**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 37 | volume::1, Issue:37 | బుధవారం 03 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## యూఎస్ ప్రెసిడెంట్‌పై పుతిన్ విమర్శలు



అమెరికా విచక్షణారహిత ఆర్థిక ఆంక్షలు, అదనపు సుంకాలు విధిస్తుందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పరోక్షంగా ట్రంప్‌ని విమర్శించారు. రష్యా-చైనా సంబంధాలు చాలా బలంగా ఉన్నాయని, ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి రెండు దేశాలు బ్రిక్స్ సమూహాన్ని బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నాయని పుతిన్ అన్నారు. చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సమావేశానికి హాజరైన ఆయన చైనా మీడియాతో మాట్లాడారు. ఆర్థిక వ్యవస్థలను నూతన వలసవాద సాధనాలుగా మార్చడం ఆపాలని అమెరికా పేరు చెప్పకుండా విమర్శించారు. భారతదేశంతో సహా అనేక దేశాలపై అదనపు సుంకాలు, ఆర్థిక ఆంక్షల గురించి ట్రంప్ బెదిరింపులను పుతిన్ ప్రస్తావించారు. మనం మొత్తం మానవాళి ప్రయోజనం కోసం పనిచేయాలని, "వివక్షతో ఆంక్షలు" సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయని పేర్కొన్నారు. బ్రిక్స్ సమూహం ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి, ప్రాంతీయ, అంతర్జాతీయ భద్రతపై సాధారణ అభిప్రాయాలను పంచుకునే సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందని వెల్లడించారు. సభ్య దేశాలు ప్రపంచం యొక్క సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ఆటంకం కలిగించే వివక్షత ఆంక్షలకు వ్యతిరేకంగా వైఖరి తీసుకోవాలని కోరారు.

### రూ.186 కోట్ల వ్యయంతో మెడికల్, నర్సింగ్

## కాలేజీలు నిర్మాణం ప్రారంభం



మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో మంగళవారం సుమారు 186 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబడిన మెడికల్, నర్సింగ్ కాలేజీలతో పాటు 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, బాలుర-బాలికల హాస్టల్ ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్, పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.ప్రారంభోత్సవం అనంతరం మంత్రులు మూడవ సంవత్సరం చదువుతున్న దమయంతి, స్వాతి, ప్రకాశ్ పాండే, మైదేహి వర్మ, అనీషా, యతేశం తదితర వైద్య విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారి అనుభవాలు, అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ, పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు సాగుతోందని చెప్పారు. జిల్లాకు ఇప్పటికే 18 టన్నుల యూరియా చేరిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరింత కోటా సాధించేందుకు మంత్రివర్గం త్వరలో ఢిల్లీకి వెళ్లనుందని వివరించారు. వైద్య ఆరోగ్యశాఖ బలోపేతానికి పదోన్నతులు కల్పించి, అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

## మూడురోజులు భారీ వర్షాలు...



తెలంగాణలో మరో మూడురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని.. రాబోయే 24గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపింది. ఆ తర్వాత ఒడిశా మీదుగా పశ్చిమ వాయువ్య దిశగా కదిలే అవకాశాలున్నాయని పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, కొత్తగూడెం, హన్మకొండ, జనగాం, జయశంకర్, భూపాలపల్లి, కామారెడ్డి, ఖమ్మం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, సంగారెడ్డి, వరంగల్, వికారాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బుధవారం ఆదిలాబాద్, కొత్తగూడెం, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పింది.

### ఈసీ, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు..

# బాధాకరం అన్న సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: ఇటీవల ఈసీకి రాజకీయ పార్టీల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఒకరిపై ఒకరు ఆరోపణల వర్షం కురుస్తూనే ఉంది. ఈ పోకడలపై సుప్రీంకోర్టు కూడా కీలకవ్యాఖ్యలు చేసింది. కేంద్రప్రభుత్వంతో ఈసీ కుమ్మక్కై ఓటర్లను తారుమారుచేస్తూ ఓటు కుంభకోణానికి పాల్పడుతున్నదని ఇండియా కూటమి ఆరోపిస్తున్నది. దీంతో బీహార్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటర్ల జాబితాలో మర్పులు, చేర్పుల కోసం నామినేషన్ల దాఖలుకు చివరితేదీ వరకు అవకాశం ఉంటుందని ఎన్నిక సంఘం (ఈసీ) కోర్టుకు స్పష్టం చేసింది. దీంతో సెప్టెంబర్ 1తోముగిసిన గడువుపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తేలిపోయింది. బీహార్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల సంఘం ఆగస్టు 1న ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబర్ 1ని తుది గడువుగా నిర్ణయించింది. ఈ గడువును పొడిగించాలని కోరుతూ కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్పై సోమవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వైఖరిని తెలియజేసింది. అభ్యంతరాలను సెప్టెంబర్ 30 తర్వాత కూడా స్వీకరిస్తామని, నామినేషన్ల ప్రక్రియ ముగిసేంత వరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది.

# బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెన్షన్

- జూబ్లీహిల్స్ జాగృతి కార్యాలయం వద్ద ఉద్రిక్తత...
- హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, సంతోష్ రావుకు వ్యతిరేకంగా ప్లకార్డులు...
- కవిత ఏ నిర్ణయం తీసుకున్నా వెంటే ఉంటామన్న జాగృతి నేతలు...




బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. పార్టీ నుంచి ఆమెను సస్పెండ్ చేస్తున్నట్టు అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే, ఆమె మద్దతుదారులు, జాగృతి కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. జూబ్లీహిల్స్‌లోని జాగృతి ప్రధాన కార్యాలయానికి భారీ సంఖ్యలో చేరుకున్న కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. 'జై కవితక్క.. జై జాగృతి' అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇదే సమయంలో, హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, సంతోష్ రావులకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో జాగృతి కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జాగృతి నేతలు మాట్లాడుతూ, కవితను పార్టీ నుంచి బహిష్కరించడం వల్ల ఆమెకు ఎలాంటి నష్టం జరగదని అన్నారు. తన తండ్రి కేసీఆర్‌పై సీబీఐ విచారణను ఆమె తట్టుకోలేకపోయారని తెలిపారు. చాలా రోజులుగా కవితను పార్టీకి దూరం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. సామాజిక తెలంగాణ కోసమే కవిత పోరాడుతున్నారని, బడుగు బలహీన వర్గాలు ఆమె వెంటే ఉంటాయని స్పష్టం చేశారు. ఈ తాజా పరిణామాలపై ఎమ్మెల్సీ కవిత తన సన్నిహితులతో సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ నిర్ణయం నేపథ్యంలో, తన ఎమ్మెల్సీ పదవితో పాటు పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేయాలని ఆమె నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ అంశాలపై స్పష్టత ఇచ్చేందుకు ఆమె మీడియా ముందుకు వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## రేవంత్ రెడ్డికి వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో పెద్ద ఊరట లభించింది. నాలుగేళ్ల క్రితం నమోదైన ఒక కేసులో వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాల్సిన అవసరం లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయనకు మినహాయింపు ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే, 2021లో ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టాయి. ఈ ఘటనపై సైఫాబాద్ పోలీసులు రేవంత్ రెడ్డితో పాటు పలువురిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఈ కేసు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ దశలో ఉంది. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి, తనపై నమోదైన ఈ కేసును పూర్తిగా కొట్టివేయాలని కోరుతూ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, కింది కోర్టులో విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావడం నుంచి ఆయనకు మినహాయింపు ఇచ్చింది. ఈ వ్యవహారంపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వరరావును హైకోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను వచ్చే నెల, అనగా అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

## ఆన్‌లైన్ బెట్టింగ్ గ్యాంగ్ అరెస్ట్




హైదరాబాద్ : నగరంలో మరో ఆన్‌లైన్ బెట్టింగ్ గ్యాంగ్ గుట్టురట్టైంది. నగర్‌లో అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ రాకెట్‌ను టాస్క్ ఫోర్స్ (సౌత్) టీమ్ సోమవారం అరెస్ట్ చేసింది. నిషేధిత ఖేలో గేమ్స్ బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తున్న ముఠాకు సంబంధించిన ఎనిమిది మందిని అరెస్టు చేసింది. ఈ ముఠా ఆన్‌లైన్ బెట్టింగ్ కోసం పలు రకాల మొబైల్ అప్లికేషన్‌లను ఉపయోగిస్తోంది. మారు వ్యక్తుల పేర్లతో యూజర్ ఐడీలు, బ్యాంక్ ఖాతాలను సృష్టించి జోరుగా దందా నిర్వహిస్తున్నారు. అరెస్టయిన నిందితులను జి వినయ్ కుమార్, ఎన్ సాయి వర్ధన్ గౌడ్, డి రాహుల్, డి జెశ్వంత్ తేజ, వేణు గోపాల్, కె రామ్, వేల్పుల ఆకాష్, డి ప్రణయ్‌గా గుర్తించారు. మరో ఇద్దరు కీలక నిందితులు కరీంనగర్‌కు చెందిన రాజేష్, అస్లాం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బెట్టింగ్ రాకెట్‌ను నడపడానికి ఈ ముఠా ఏకంగా 235 యూజర్ ఐడీలను జనరేట్ చేసి, కమిషన్ ప్రాతిపదికన యువతను వల్లో వేసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే రూ. రూ. 29,81,000 లక్షల విలువైన ఆన్‌లైన్ లావాదేవీలను స్తంభింపజేశారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న ఎస్ఆర్ నగర్ పోలీసులు, దర్యాప్తు చేస్తున్నారు.

## బిహార్‌లో రేషన్ డీలర్ల

### నిరసనపై లాఠీచార్జి ఖండన




పాట్నా: బిహార్ రాష్ట్రంలో రేషన్ డీలర్లు తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన చేపట్టారు. అయితే వారి శాంతియుత నిరసనపై పోలీసులు లాఠీచార్జి చేశారు. అంతేకాక వాటర్ కేనన్లను కూడా వినియోగించారు. ఈ ఘటన డీలర్లలో ఆగ్రహం రేపింది. ఈ సంఘటనపై రేషన్ డీలర్ల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ఉపాధ్యక్షుడు దివి లీలా మాధవరావు తీవ్రంగా స్పందించారు. సోమవారం ఒక ప్రకటనలో ఆయన ఈ చర్యలను దారుణమని అభివర్ణించారు. శాంతియుతంగా డీలర్లు తమ హక్కుల కోసం నిలబడ్డారని గుర్తు చేశారు. అలాంటి వారి మీద బలవంతం చేయడం అంగీకారయోగ్యం కాదని అన్నారు. డీలర్ల సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని లీలా మాధవరావు స్పష్టం చేశారు. సమస్యలతో బాధపడుతున్న డీలర్లను అణచివేయడం తప్పు అని పేర్కొన్నారు. వారి డిమాండ్లు వినిపించకుండా అణచివేత పాలన న్యాయం కాదని అన్నారు. బిహార్‌లో రేషన్ డీలర్లు చాలాకాలంగా సమస్యలు ఎదుర్కొంటున్నారు. నిత్యావసర సరుకుల సరఫరాలో ఆలస్యం జరుగుతుందని అంటున్నారు. అదనంగా వారికి ఇచ్చే కమీషన్ చాలా తక్కువగా ఉందని ఫిర్యాదు చేస్తున్నారు. డీలర్ల ఖర్చులు పెరుగుతున్నా, ఆదాయం తక్కువగా ఉండటంతో జీవనోపాధి కష్టమైందని చెబుతున్నారు. తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడంతో వారు నిరసనకు దిగారు. కానీ ఆ నిరసనను అణచివేయడానికి పోలీసులు బలప్రయోగం చేశారు. లాఠీచార్జి, వాటర్ కేనన్ల వినియోగం ప్రజాస్వామ్యంలో అంగీకరించలేని చర్య అని పౌర సమాజం కూడా విమర్శిస్తోంది. ఈ సమస్యను కేవలం బిహార్ ప్రభుత్వం మాత్రమే కాదు, కేంద్ర ప్రభుత్వం కూడా గమనించాలని రేషన్ డీలర్ల సమాఖ్య డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా డీలర్ల సమస్యలు ఒకే విధంగా ఉన్నాయని గుర్తు చేశారు. వాటికి ఒక సమగ్ర పరిష్కారం అవసరమని తెలిపారు.

# శ్రీ చైతన్య యూత్ మహిళా భక్తులకు చీరల పంపిణి



**చందుర్తి, సెప్టెంబర్ 02, మన వార్త.** చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో ఎన్నారై పోతంగల్ లావణ్య భూపాల్, దంపతుల ఆధ్వర్యంలో శ్రీ చైతన్య యూత్ మహిళా భక్తులకు మంగళవారం చీరల పంపిణి చేసారు. ఈ సందర్భంగా లావణ్య, భూపాల్, దంపతులు మాట్లాడుతూ,గత 25 సంవత్సరాలనుండి ప్రతి సంవత్సరం శ్రీ చైతన్య యూత్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలు నిర్వహిస్తున్న యూత్ సభ్యులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మా వంతు శ్రీ చైతన్య యూత్ వారికి మున్ముందు ఆర్థికంగా ఎల్లా వేళలా సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు.

# చందుర్తి మండలం లో ఘనంగా కుంకుమ పూజ



**చందుర్తి,సెప్టెంబర్ 02,మన వార్త.**
గణేష్ నవరాత్రుల్లో భాగంగా చందుర్తి మండలం తో పాటు వివిధ గ్రామాలలో మంగళవారం కుంకుమ పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.చందుర్తి మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో కొలువైన గణనాథుడి కి అర్చకులు రాజూరి సద్గుణాచారి వేదమంత్రోత్సారణలతో మంగళవారం 20 మంది ఆడపడుచులు అత్యంత భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం నిర్వహించే కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.. అనంతరం హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల కేంద్రం లో రెయిన్బో యూత్ సభ్యుల ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు.స్థానిక మహిళలు కుంకుమ పూజలో పాల్గొన్నారు. అనంతరం గణనాథుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.జోగాపూర్ గుడిపేట కుంకుమ పూజ సహార యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు అమరబండ విజయ్,శ్రీకాంత్,నవీన్, మధు, వంశీ, అఖిల్, వర్ధన్,వరుణ్,విష్ణు, నాగరాజు,జలంధర్, పాల్గొన్నారు.

# బొలారం బజార్ రైల్వే స్టేషన్ ప్రయాణికులకా చెత్త గోదామా



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 2 మన వార్త :** సికింద్రాబాద్ నగరానికి సమీపంలోని మల్కాజ్గిరి జిల్లా బొలారం బజార్ రైల్వే స్టేషన్ రోజూ వందలాది మంది ప్రయాణికులు ఉపయోగించే ఒక ముఖ్యమైన స్టేషన్. అయితే ప్రస్తుత పరిస్థితులు ఆందోళనకరంగా మారి, ప్రజలు తీవ్ర అసౌకర్యాలను ఎదుర్కొంటున్నారు.ప్రధాన సమస్యలుకార్మికుల సమస్య: ప్రతిరోజూ వందలాది కార్మికులు స్టేషన్ దగ్గర గుమికూడటంతో రహదారి బిగుసుకుపోతోంది. మార్కెట్ వెళ్లే వారికి, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు. వీరికి ప్రత్యేక కార్మిక భవనం అవసరమని స్థానికులు కోరుతున్నారు.పరిసరాల పరిశుభ్రత లోపం: స్టేషన్ చుట్టూ చెత్త కుప్పలు పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. రోడ్డు పక్కన వాడేసిన వస్తువులు, పాడైన సామగ్రి గుట్టలుగా పేరుకుపోవడంతో నడవడమే కష్టమైంది.రోడ్ల దుస్థితి స్టేషన్‌కి వెళ్లే రోడ్లు సన్నగా ఉండటం, స్క్రాప్ షాప్ యజమాని రోడ్డుపై సామాన్లు వేసి వ్యాపారం చేయడం వాహన రాకపోకలకు ఆటంకం కలిగిస్తోంది.ప్రయాణికుల అసౌకర్యం స్టేషన్ ప్రాంగణం శుభ్రంగా లేకపోవడంతో కుటుంబాలు, వృద్ధులు, పిల్లలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.ప్రజల డిమాండ్లు 1. రైల్వే %ఠ% మున్సిపల్ అధికారులు కలిసి శాశ్వత పరిశుభ్రత చర్యలు చేపట్టాలి. 2. స్టేషన్ చుట్టూ చెత్త తొలగింపు, రోడ్ల మరమ్మత్తులు తక్షణం చేయాలి. 3. డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసి, శానిటేషన్ వర్కర్లను నియమించాలి.బొలారం బజార్ రైల్వే స్టేషన్ రైల్వే ప్రతిష్టకు తగినట్టుగా శుభ్రంగా, సౌకర్యవంతంగా మారేందుకు అధికారులు తక్షణమే స్పందించాలన్నది ప్రయాణికుల అభిప్రాయం.

# మచ్చ బొల్లారం డివిజన్ అభివృద్ధి పనుల త్వరగా ప్రారంభించండి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 2 మన వార్త :** అల్వాల్ సర్కిల్ లోని 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ఎస్ ఈ. చిన్నారెడ్డిని కలిసి, 133 డివిజన్ పరిధిలో గతంలో కమిషనర్ ఖానన్ ఐఎఎస్ వివిధ సందర్భాల్లో మంజూరు చేయమని సూచించిన పనులను త్వరితగతిన ప్రారంభించవలసిందిగా కోరారు. దీనికి ఎస్ ఈ. చెన్నారెడ్డి సానుకూలంగా స్పందించారు,వీలైనంత త్వరగా పనులను ప్రారంభించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.గణేష్ విగ్రహ నిమజ్జనానికి ఏర్పాటు చేసిన చెరువులు కొలనులను వ్యక్తిగతంగా సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆయనను అభ్యర్థించారు.గణేష్ ఉత్సవ సమితి అల్వాల్ సర్కిల్ కన్వీనర్ టి. వినయ్ శంకర్, మల్లికార్జున్,కార్తిక్, రవికిరణ్, అజయ్ రెడ్డి, మరియు మల్కాజ్గిరి సర్కిల్ కో-కన్వీనర్ ఆర్. అనిల్ కుమార్ కలిసి, గణేష్ పూజా వేడుకలకు ఆహ్వానించారు. జితేందర్ నాథ్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా రవాణాకు ఇవ్వబందులు లేకుండా ప్రత్యేక చర్యలు



**-వర్షాలతో గుంతలుగా మారిన ములుగు రోడ్డు జంక్షన్ మరమ్మత్తులను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని..**

**హనుమకొండ సెప్టెంబర్ 02(మనవార్త ప్రతినిధి):** ప్రజా రవాణాకు ఇబ్బంది లేకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ములుగు రోడ్డులో ఇటీవల ఏర్పడిన గుంతలు,పాక్షికంగా దెబ్బతిన్న రహదారులపై శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆయన ములుగు రోడ్డు వద్ద గుంతల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి,వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు.ప్రజలకు అనవసరమైన ఇబ్బందులు కలగకుండా,రహదారి మరమ్మతులను వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.అదే విధంగా,కూడలిలో రోడ్డు విస్తరణ మరియు సీసీ రోడ్డు ఏర్పాటు అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేకంగా చర్చించారు.రానున్న రోజుల్లో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు,టీపీసీసీ మెంబెర్ బత్తిని శ్రీనివాస్ రావు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయ సురేందర్,మాజీ కార్పొరేటర్ అబూబకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు,రెడ్ క్రాస్ సభ్యులు బిల్లా రమణ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు సంగీత్ నాయకులు మామిడిశెట్టి రాజు,కమల్,వరుణ్,రాకేష్,అనిల్,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు

# మానేరులో గల్లంతైయిన వ్యక్తి కుటుంబానికి రాష్ట్రప్రభుత్వ ఆర్థిక సాయం



**గంభీరావుపేట. సెప్టెంబర్ 2 మన వార్త ప్రతినిధి** సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రూ. 5 లక్షల చెక్కు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝావరదలో మృతి చెందిన పశువుల యజమానులకు రూ. లక్ష 50 వేల పరిహారం చెక్కుల పంపిణీగంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద గల్లంతైయిన వ్యక్తి కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసింది. అలాగే వరదలో చనిపోయిన పశువుల యజమానులకు పరిహారం చెక్కులను పంపిణీ చేసింది.ఆర్థిక సహాయం అందించి..భరోసాకల్పించి.గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద పంపుకాడి నాగయ్య మానేరు దాటుతూగల్లంతు అయ్యారు. ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఇప్పటికే వెతుకుతున్నారు. ఈ సందర్భంగా పంపుకాడి నాగయ్య భార్య లక్ష్మికి రూ. ఐదు లక్షల విలువైన చెక్కును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం అందజేశారు.పశువుల యజమానులకు.గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన గడ్డమీది మణెమ్మకు చెందిన రెండు పశువులు, ప్రవీణ్ గౌడ్ కు చెందిన ఒక పశువు వరదలో గల్లంతు అయ్యాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం చెక్కులు గడ్డమీది మణెమ్మకు రూ. లక్ష, ప్రవీణ్ గౌడ్ కు రూ. 50 వేల విలువైన చెక్కును జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ విజయ సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు జిల్లా పశువుల సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి తాసిల్దార్ ఎంపీడీవో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారజిల్లా పౌర సంబంధాల అధికారి రాజన్న సిరిసిల్ల చే జారీ చేయనైనది.

# సులభ పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్




**గంభీరావుపేట .సెప్టెంబర్ 2 మనవార్త ప్రతినిధి** ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలివిద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండాలినర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయం ఆకస్మిక తనిఖీవిద్యార్థులకు సులభమైన పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలని, అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేట మండలం నర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని అన్ని తరగతి గదులు, వంటగదిని స్వయంగా తిరిగి పరిశీలించారు.పాఠాలు బోధిస్తూ...ప్రశ్నలు అడిగి.. సమాధానాలు రాబట్టి..7,8,9,10 తరగతులలోని విద్యార్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్, హిందీ పాఠాలనుబోధించారు.విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు హిందీ టెక్స్ట్ బుక్ లోని పాఠ్యాంశాన్ని చదవలేకపోవడం గమనించి టీచర్ పై అసహనం వ్యక్తం చేశారు భవనం పైకప్పు లీకేజీ కాకుండా మరమ్మత్తు చేయించాలివిద్యాలయం గదుల్లోకి దోమలు, పురుగులు, పాములు రాకుండా కిటికీలను రిపేర్, మెష్ లు ఏర్పాటు చేయించాలని, వాటర్ లీకేజీలు, బిల్డింగ్ మీద నీరు నిల్వకాకుండా రూఫ్ లీకేజీ కాకుండా మరమ్మత్తు (వాటర్ ప్రూఫ్ఫింగ్) చేయించాలని అధికారులకు సూచించారు. విద్యాలయం, సిబ్బంది క్వార్టర్స్ ఆవరణలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ సెక్రటరీ ని ఆదేశించారు. 15 రోజుల్లో మళ్లీ వస్తా..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. అన్ని పాఠ్యాంశాలపై విద్యార్థులకు పట్టు వచ్చేలా మెరుగైన రీతిలో బోధించాలని ఆదేశించారు. మరో 15 రోజుల్లో విద్యాలయానికి మళ్లీ వస్తానని, తనిఖీ చేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ విజయ సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు తాసిల్దార్ ఎంపీడీవో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి రాజన్న సిరిసిల్ల చే జారీ చేయనైనది.

# పశువులను నీటి ప్రవాహ ప్రదేశాలకు తీసుకువెళ్లవద్దు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**గంభీరావుపేట .సెప్టెంబర్ 2 మన వార్త ప్రతినిధి.** వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారుల మరమ్మతుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలిరైతులు, ప్రజలు, మత్స్యకారులు జాగ్రతగా ఉండాలిగంభీరావుపేట మండలంలోని భారీ వర్షాలు, వరద ప్రవాహంతో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ లైన్ ల పరిశీలనభారీ వర్షాల నేపథ్యంలో మానేరు ప్రవహించే గ్రామాల రైతులు, పశువుల యజమానులు మూగజీవాలను నీరు పారే ప్రాంతాలకు తీసుకువెళ్ళవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు.ఇటీవల భారీ వర్షాలు, వరదల ప్రవాహంతో గంభీరావుపేట మండలంలో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ పరికరాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. నర్మాల నుంచి లింగన్నపేట వెళ్లే రహదారి మొత్తం వరదలకు పాడైంది. రహదారులు, మిషన్ భగీరథ పైప్ లైన్లు, విద్యుత్ పరికరాలకు వెంటనే మరమ్మతు చేయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పనులు వేగంగా పూర్తి చేసి నీటి, విద్యుత్ లైన్ లను పునరుద్ధరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. వర్షాలు తగ్గే వరకూ పశువుల కాపరులు నీటి ప్రవాహం ప్రదేశాలకు జీవాలను తీసుకువెళ్ళవద్దని సూచించారు. రైతులు, ప్రజలు, మత్స్యకారులు వరద ప్రవాహాల వద్దకు వెళ్లకూడదని పేర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలనికలెక్టర్ ఆదేశించారు.ఇక్కడ గంభీరావుపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్, ఎంపీడీఓ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌరసం మండలాధికారి రాజన్న సిరిసిల్ల చే జారీ చేయనైనది.

# నీట మునిగిన పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్...



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 2(మన వార్తా ప్రతినిధి)** గత నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన పంట వివరాలు సేకరించడం జరుగుతుందని, ప్రభుత్వం పంట నష్ట పరిహారం చెల్లించేందుకు పంటల వివరాలు సేకరిస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ అన్నారు, చిన్న శంకరంపేట మండలంలో గత నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన పంటలను జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ లు పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో నీట మునిగిన పంటల వివరాలు సేకరించడం జరుగుతుందని, ప్రభుత్వ ఆదేశానుసారం పంట నష్ట వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు, రైతులు తమ పంట ఎవరిదైనా నీట మునిగినట్టయితే మండల వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని, స్థానిక మండల వ్యవసాయ అధికారులు సైతం గ్రామాలలో తిరిగి వంట నష్టం వివరాలను సేకరిస్తున్నారని ఆయన అన్నారు, మరో మూడు నాలుగు రోజులలో పంట నష్ట వివరాలను పూర్తిగా సేకరించి ఉన్నతాధికారులకు అందించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ తెలిపారు.

## ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి...



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 2(మన వార్తా ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ తనిఖీ చేసి పలు రికార్డులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులను కొనుగోలు చేసే రైతులు ప్రతి ఒక్కరు తప్పకుండా బిల్లు పొందాలని, దుకానాధారులు ఎరువులు విక్రయించే ముందు తప్పకుండా ఆధార్ కార్డు నంబర్ నమోదు చేసుకొని ఎరువులను విక్రయించాలని తెలిపారు.

## సిబిఐ విచారణను నిరసిస్తూ బిఆర్ఎస్ ధర్నా



**జహీరాబాద్, సెప్టెంబర్ 2 (మన వార్త):** కాంగ్రెస్ పార్టీ చర్యలకు నిరసనగా జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జహీరాబాద్ పట్టణంలో ధర్నా, రాస్తా రోకో చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ పై చేస్తున్న కుట్రతో పాటు, తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తుందని విమర్శించారు. సిబిఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసి వేయడమే నని, నిన్నటి దాకా సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్క రోజులోనే మాట ఎందుకు మార్చాడని ప్రశ్నించారు. తెలంగాణా ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐ కి అప్పజెప్పడం వెంటనే ఉప సంహరించు కోక పోతే మున్ముందు ధర్నా కార్యక్రమాలు ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బెదిరింపులు, కేసులు మా పార్టీకి కొత్త కాదని, ఒక వైపు రైతులు పంటలకు యూరియా లేక అల్లాడి పోతుంటే, వారి గురించి పట్టించుకునే వారే కరువయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ మండలాల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, సంజీవ్ రెడ్డి, నర్సింలు, రవీందర్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ



**గజ్వేల్ సెప్టెంబర్ 02 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద మంగళవారం కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ కుటుంబ సభ్యుల సౌజన్యంతో పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని ప్రతి మంగళవారం దాతల సహకారంతో హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అల్పాహారం దాతలకు హనుమాన్ స్వామి ఆశీర్వాదం ఉంటుందని అన్నారు,ఈరోజు పులిహోర పంపిణీ దాత గోలి సంతోష్ కుటుంబ సభ్యులకు దేవదేవతల అనుగ్రహం ఉంటుందని, గోలి సంతోష్ నిత్యం సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ, మంచి గుర్తింపు తెచ్చుకున్నారని వారికి మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల భద్రయ్య, దొంతుల సత్యనారాయణ,కైలాస ప్రశాంత్,శ్రీహరి, గందే సంతోష్, తదితరులు పాల్గొన్నారు

## సీసీ కెమెరాలు ప్రారంభించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



**-ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానంలి.....**

**-సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు......**

**-లిపోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ.......**

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 02 మన వార్త ప్రతినిధి** దౌల్తాబాద్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలు ప్రారంభించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ,ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఉన్న వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు, అభినందించారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో ముఖ్యమైన చౌరస్తాలలో ఎంట్రీ, ఎగ్జిట్ 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల కీలక పాత్ర వహిస్తాయి, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు, నేరరహిత సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం, ప్రజలకు భద్రత, సెన్సాఫ్ ఆఫ్ సెక్యూరిటీ కలిగించడంలో సీసీ కెమెరాలు చాలా ముఖ్యం,నేరాలను నియంత్రించడంలో నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయి, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సీసీ కెమెరాలు ఉన్న ఇండ్లలో కాలనీలలో గ్రామాలలో నేరస్తులు నేరం చేయడానికి భయపడతారని తెలిపారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు గ్రామస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని సూచించారు దౌల్తాబాద్ బస్టాండును ఎస్ఐ అరుణ్ చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తీసివేసి, బస్టాండ్ ఆవరణంలో ఎత్తు పల్లాలు లేకుండా మొరం పోయించినాడు, బాత్రూమ్స్ లైటింగ్ నీటుగా చేయించడం వల్ల ఇప్పుడు బస్సులు వచ్చి పోతున్నాయి బస్టాండ్ ను సందర్శించి సందర్శించిన పోలీస్ కమిషనర్ ఎస్ఐ ని అభినందించారు గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో కాసేపు సరదాగా గడిపి వారికి అందిస్తున్న ఫుడ్ మెనూ అడిగి తెలుసుకున్నారు దౌల్తాబాద్ మండల కేంద్రంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని సందర్శించారు ఆనందోత్సవాల మధ్య వినాయక నిమజ్జనం కార్యక్రమం నిర్వహించుకోవాలని యూత్ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి నరసింహులు, తొగుట సిఐ లతీఫ్, దౌల్తాబాద్ ఎస్ఐ అరుణ్ కుమార్, తొగుట ఎస్ఐ రవికాంత్ రావు, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, మాజీ జెడ్పిటిసి భూపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు భద్రయ్య, రాములు, అశోక్, లాల్, రమేష్, నరసింహారెడ్డి, ఎల్లయ్య మరియు దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఉన్న వ్యాపారస్తులు, ప్రజలు ప్రజాప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**హనుమకొండ సెప్టెంబర్ 02(మనవార్త ప్రతినిధి):** వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ వడ్డేపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ఓపి, గర్భిణీలు,బాలింతలకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. సరిపోల్చి చూసిన అనంతరం రికార్డులలో సమగ్ర వివరాలు నమోదు చేయకపోవడంపై సిబ్బందిని కలెక్టర్ మందలించారు. ఆరోగ్య కేంద్రంలోని పలు విభాగాలను సందర్శించి వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ అందుబాటులో లేకపోవడంపై కలెక్టర్ ఆరా తీయగా తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు ల్యాబ్ టెక్నీషియన్ డిప్యూటేషన్ పై పంపించినట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య కలెక్టర్ కు తెలియజేశారు. పేషెంట్స్ కు వైద్య పరీక్షలను ఎలా నిర్వహిస్తున్నారని కలెక్టర్ అడగగా వారంలో రెండు రోజులపాటు సోమ,శుక్రవారాలు స్టాఫ్ నర్స్ ద్వారా రక్త నమూనాలను సేకరించి వాటిని తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు పంపిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వివరణ ఇచ్చారు. అదేవిధంగా వడ్డేపల్లిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిర్మిస్తున్న శాశ్వత భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనులు పూర్తి చేయడానికి ఇంకెంత సమయం పడుతుందని కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి,వడ్డేపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మాలిక,ఇతర వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సిబిఐ విచారణ మరో ఉద్యమానికి సిద్ధమంటున్న ఉద్యమకారుడు శోభన్ బాబు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 2 మన వార్త :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుపై సిబిఐ ఎంక్వయిరీకి సంబంధించిన పరిణామాలపై రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చ వేడెక్కింది. ఈ క్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు శోభన్ బాబు కఠినంగా స్పందించారు. కేసీఆర్ ను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న ఈ చర్యలపై మేము మౌనం పాటించము. అవసరమైతే మరో ఉద్యమం చేపడతాం అని ఆయన హెచ్చరించారు. ఉద్యమకారుడు శోభన్ బాబు వ్యాఖ్యలు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో త్యాగాలు చేసి, ఉద్యమానికి నాయకత్వం వహించిన కేసీఆర్‌ను ఇలా విచారణల పేరుతో ఇబ్బందిపెట్టడం సరైన పద్ధతి కాదు. ప్రజాస్వామ్యంలో పోరాటం మాకెప్పుడూ తెలిసిన మార్గం. అవసరమైతే ఉద్యమం మళ్లీ రోడ్లపైకి వస్తుంది. తెలంగాణ ప్రజల గౌరవాన్ని దెబ్బతీయడం ఎవరూసహించరు. కేసీఆర్‌పై జరుగుతున్న సిబిఐ దర్యాప్తు వెనుక రాజకీయ ప్రేరణలు ఉన్నట్టు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఉద్యమ స్ఫూర్తి ఇంకా తెలంగాణ యువతలో ఉందని, అవసరమైతే మళ్లీ ప్రజలు వీధులకే వస్తారు. కవితపై సస్పెన్షన్ శోభన్ బాబు హర్షం ఇదే సమయంలో కల్వకుంట్ల కవితపై సస్పెన్షన్ వేటు వేయడం పట్ల కూడా శోభన్ బాబు హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ నైతికత పరంగా ఇది సరైన నిర్ణయం అని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఘనంగా డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్2(మన వార్త ప్రతినిధి రాజు)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో డా..వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు, కార్యకర్తలతో కలిసి చౌరస్తాలోని దివంగత మాజీ ముఖ్యమంత్రి, సంక్షేమప్రాధాత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు కాలినడకన బయలుదేరి ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పేదల సంక్షేమ పథకాల పితామహుడు, రైతు భాంధువుడు, అపర భగీరథుడు, ఆరోగ్యశ్రీ ప్రధాత, వైఎస్ అని అని కొనియాడారు. పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే గొప్ప నాయకుడు వైఎస్ ర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కెకెయం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, ఎక్స్ కౌన్సిలర్ జయరాం, ఎక్స్ కౌన్సిలర్ రంగారావు, సిహెచ్ బుచ్చిరెడ్డి,బి శివకుమార్ గౌడ్, కూన రాఘవేంద్ర గౌడ్, రషీద్ బేగ్, చాంద్ పాషా, పెంటయ్య ముదిరాజ్, చౌడా శ్రీనివాస్, బాలప్ప, టిల్లు, పవన్ గుప్తా, షాకీర్, మధుసూదన్, కే శంకర్, గుబ్బల రమణ, మల్లం శీను, తోకల శ్రీను, రంగనాథ్, ఎల్లయ్య, అరుణ్ కుమార్, బిల్లా, పిల్లి ఆంజనేయులు, మురళి, దినేష్, తౌఫిక్, గోపాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వెంకటేష్ యాదవ్, లింగం యాదవ్, డాన్ శీను, అలివేలు, పూలమ్మ, శ్యామల, అరుణ, కిషోరి, కృష్ణ గౌడ్, మక్బుల్ బాయ్, వాణి, రఘు యాదవ్, జాంగిర్, గౌరిశెట్టి శివ, మురళి గౌడ్, రజాక్, రమేష్ గౌడ్, లక్ష్మణ్, వెంకట్, పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, యువజన పార్టీ నాయకులు, ఎన్ సి యు ఐ నాయకులు,అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నందికంటి శ్రీధర్ జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 2 మన వార్త :** అల్వాల్ సర్కిల్లో బి.ఆర్.ఎస్ నాయకుడు, ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ జన్మదినం సందర్భంగా స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు ఆర్థిక సహాయం,భిక్షాటకులకు అల్పాహార పంపిణీ చేస్తూ పేదల అభ్యున్నతికి తమ వంతు కృషి కొనసాగించారుడాక్టర్ నర్ల సురేష్ వ్యాఖ్యలు సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ పొందిన బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ. పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసే శ్రీధర్ పుట్టినరోజు మాకు ఒక పండుగ లాంటిదే. వృద్ధులకు ఆర్థిక సహాయం, భిక్షాటకులకు అల్పాహార పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాం. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉన్నత పదవులు అధిరోహించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం అని తెలిపారు. పాల్గొన్న నాయకులు ఈ కార్యక్రమంలో పవన్, రమేష్, లక్ష్మణ్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి, మహేష్, జావిద్, డప్పు రాజు, సతీష్, రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో బి.ఆర్.ఎస్ నాయకులు హాజరై శ్రీధర్ అన్న జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు.



# మల్యాలలో వైయస్ఆర్ కు నివాళి



**మల్యాల, సెప్టెంబర్ 02(మన వార్త ప్రతినిధి)** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బ్లాక్ ఆఫీస్ వద్ద ఉన్న సోనియా గాంధీ గుడి ముందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి, ఆదిరెడ్డి, వెలుమ లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, ముత్యాల రామలింగారెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నేరెళ్ల సతీష్ రెడ్డి, మ్యక లక్ష్మణ్, కంచర్ల లక్ష్మణాచారి, వీరబత్తిని ప్రసాద్, నాగులపేట సంజీవ్ , మిట్టీ శీను, నులుగొండా సురేష్ , మల్లయ్య, తాళ్ల హరినాథ్, నక్క అనిల్, తెడ్డు సురేష్, పృధ్వీరాజ్, గడి అనిల్, మండల సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ సాయి, శంకర్ గౌడ్, రామగిరి మురళి, శంషుద్దీన్, సైదల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యనగర్ వినాయక మండపాన్ని సందర్శించిన మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్



**వేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 2 మన వార్త :**మల్కాజ్గిరి నియోజకవర్గం ఓల్డ్ అల్వాల్ సూర్య నగర్ లో విఘ్నేర అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపాన్ని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు నందికంటి తరుణ్, బద్రీనాథ్ రెడ్డి, హరి, హరికృష్ణ ఎంపీ ని స్వాగతించి, వినాయకుని ప్రత్యేక పూజల్లో పాల్గొనేలా చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు మాణిక్య రెడ్డి, మల్లికార్జున గౌడ్, కార్తీక్ గౌడ్, అజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ దర్శనాలు పొందుతున్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి..



**– మున్సిపల్ కమిషనర్.....**

**జమ్మికుంట, సెప్టెంబర్ 02( మన వార్త ప్రతినిధి):** మహిళలు ఆర్థికంగా అభివృద్ధే చెందాలని, రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలనే సుద్దుదేశంతో మహిళలు ఆర్థిక లావాదేవీలను పెంచుకుంటూ, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని పెంచడానికి మహిళా సంఘాలు ముందుండి నడుస్తున్నాయని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా పట్టణ సమాఖ్య మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, ఏడిఏంసి మల్లీశ్వరి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని, పట్టణ జనాభాలో మహిళలు మహిళ సంఘాలలో ఉన్నారని, వారు సొంత కాళ్లపై నిలవడానికి, వారు ఆర్థికంగా ఎదగడానికి సొంతంగా తీసుకున్న లోన్ లతో కొత్త వ్యాపారం చేసి, ఆర్థికంగా ఎదుగుతున్నారని, మహిళలు తయారు చేస్తున్న వస్తువులకు ఎలాంటి పబ్లిసిటీ లేకపోవడం వల్ల వెనుకబడుతున్నారని అన్నారు. ఇప్పుడు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులు, వారు వాడే వస్తువులను స్వయంగా అడిగి తెలుసుకున్నామని చెప్పారు. మహిళ సంఘ సభ్యురాలుగా ఉన్న ప్రతి ఒక్కరు దానిని ప్రచారం చేయాలని అయన సూచించారు. మహిళ సంఘ సభ్యురాలు తీసుకున్న లోన్ ను సద్వినియోగం చేసుకొని, కొత్త వ్యాపారాన్ని ప్రారంభించి, ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు 2024-25 ఆర్థిక లావాదేవీలను చదివి వినిపించారు. ముందుగా జీవితాన గెలుపొందిన ప్రార్థన గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజి రెడ్డి, పట్టణ సమాఖ్య కార్యదర్శి మౌనిక, కోశాధికారి గీతా, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, ఓబీలు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థుల వ్యక్తిత్వ వికాసమే భవిష్యత్తుకు పునాది

**– ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు సత్యప్రకాష్ ...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 02( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ (జాతీయ సేవా పథకం ) ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. బి. రమేష్ అధ్యక్షతన మంగళవారం వ్యక్తిత్వ వికాసం పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, గ్రాఫాలజిస్ట్ బోల్లంపల్లి. సత్యప్రకాష్ ముఖ్య అతిథిగా హజరై 'వ్యక్తిత్వ వికాసం అంటే



కేవలం మాట్లాడటం కాదు, మన ఆలోచనలు, ప్రవర్తన మరియు లక్ష్యాలపై స్పష్టత కల్గి ఉండటమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వాన్ని మెరుగు పరచడంలో కీలక పాత్ర, పోషిస్తాయని, అదే విధంగా ఉద్యోగ సాధనలో కూడా కీలక పాత్ర వహిస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఓదేలుకుమార్, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ గణేష్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కే .రాజేంద్రం, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు లోఖండే. రవిందర్, డాక్టర్ ఎంబాడి రవి, అధ్యాపకులు డాక్టర్ శ్యామల, డాక్టర్ మాధవి, ఉమాకిరణ్, రాజ్ కుమార్, కిరణ్ కుమార్, మమతా, డాక్టర్ సుష్మ, డాక్టర్ రవిప్రకాష్, సాయి. రమేష్, విద్యార్థులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కెసిఆర్ హరీష్ రావులపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలు మానుకోవాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 2 (మన వార్త ప్రతినిధి )** పాల్వంచ బిఆర్ఎస్ నాయకులు మంతపురి రాజు గౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్, కాలేరు సింధు తపస్వి, భూక్య చందు నాయక్.కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో గత 21 నెలలుగా కేసీఆర్, హరీష్ రావులపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తూ పాల్వంచ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక అంబేద్కర్ సెంటర్ నందుగల అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, జిల్లా మహిళా నాయకురాలు కాలేరు సింధు తపస్వి, జిల్లా బిఆర్ఎస్ నాయకులు భూక్య చందు నాయక్ తదితరులు మాట్లాడుతూ 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి సీఎం కేసీఆర్ తెలంగాణను సస్యశ్యామలం చేయాలనే తపనతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడానికి సంకల్పించగా అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా ఈ ప్రాజెక్టును కట్టకుండా ఆపాలని, ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే కేసీఆర్ ను భవిష్యత్ తరాలు మర్చిపోరని కుట్ర, కుయుక్తులు పన్నుతూ ఎలాగైనా ఈ ప్రాజెక్టును కట్టకుండా అడ్డుకోవాలనె ఉద్దేశంతో కోర్టులలో కేసులు వేసినా గాని అవన్నీ లెక్కచేయకుండా కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి తెలంగాణను సస్యశ్యామలం చేయడం జీవించుకోలేని కాంగ్రెస్ పార్టీ 2023 లో అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఈ 21 నెలలుగా కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారాలు చేస్తూ కేసీఆర్, హరీష్ రావులు లక్ష కోట్లు అవినీతికి పాల్పడ్డారని లేనిపోని అసత్య ఆరోపణలు చేయడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడానికి 86 వేల కోట్ల రూపాయల ఖర్చు అయితే లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని పిసి గోష్ కమిషన్ వేసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు మద్దతుగా కమిషన్ రిపోర్టులు తయారు చేయించుకోవాలని చూసినటువంటి కాంగ్రెస్ ఇప్పుడు ఈ కేసు సిబిఐకి ఇవ్వడం హాస్యాస్పదమని, కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎటువంటి అవినీతి జరగలేదని కెసిఆర్, హరీష్ రావులు ఎటువంటి అవినీతికి పాల్పడలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ కి కాకపోతే ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏ దర్యాప్తు సంస్థకు అయిన ఈ కేసును అప్పగించవచ్చని, ఈ విషయంలో ఎటువంటి విచారణకైనా సిద్ధమని, ఈ ప్రాజెక్టులో ఎటువంటి అవినీతి జరగలేదని నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని, తెలంగాణను పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు బినామీ అని, కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని బూచిగా చూపించి గోదావరి జలాలను తెలంగాణ నుండి ఆంధ్రకు తరలించి బనకచర్ల ప్రాజెక్టును ఆంధ్ర ప్రభుత్వం నిర్మించుకోవడానికి సహకరిస్తున్నాడని, చంద్రబాబుకి గురుదక్షిణ గా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించుకోవడానికి కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇంత రాద్ధాంతం చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మంతపురి రాజు గౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్, కాలేరు సింధుతపస్వి, భూక్య చందు నాయక్, సంగ్లోత్ రంజిత్, కొత్తచెరువు హర్షవర్ధన్, పూజల ప్రసాద్, కొట్టే రాఘవేంద్ర, పోసారపు అరుణ్, కాలేరు అఖిల్ మహర్షి, మహమ్మద్ నయీమ్, కందుకూరి నరేష్, కందుకూరి సునీత, అజ్మీరా ముఖేష్, దాసరి సురేష్, నడిగట్ల రంజిత్, షేక్ షరీఫ్, యాంద్రాతి రాజేష్, వరపర్ల జీవన్, ఆర్ అభి తదితరులు పాల్గొన్నారు.

# మరణం లేని మహానేత డాక్టర్ వైయస రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు




**గంభీరావుపేట సెప్టెంబర్ 2 మన వార్త ప్రతినిధి..** గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ అద్వార్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గంభీరావుపేటలోఈరోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆనాటి చంద్రబాబు నాయుడు పాలనలో ఎన్నో ఇబ్బందులు పడుతున్న రైతులను బడుగు బలహీన వర్గాలను చూసి చలించి వారి మేలు కోసం పాదయాత్ర చేసి స్వయంగా వారి బాధలు చూసి వారి విన్నపాలు విని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారుప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే పాదయాత్రలో చేసిన ప్రతి హామీ అమలు చేయాలనే దృఢ సంకల్పంతో మొదటి సంతకం దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విదంగా రైతులకు రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత డాక్టర్ వైయస్సార్ ది, పాద యాత్రలో వైద్యం కోసం ఇబ్బంది పడుతున్న వారిని చూసి వారికోసం ప్రత్యేకంగా ప్రభుత్వం సహాయం చేయాలని ఉచిత వైద్యం అందించాలని నిర్ణయించి రాజీవ్ ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టిన ఘనుడు వైయస్సార్ అని కొనియాడారు అలాగే పల్లెల్లో ప్రతి ఒక్కరికి వైద్యం అందించాలి వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపరచాలి అని 104 అంబులెన్స్ సర్వీస్ ను పెట్టారు మరియు రాష్ట్రంలో ఎక్కడ ఇబ్బంది జరిగిన వెంటనే అంబులెన్స్ రావాలని 108 ను ప్రవేశ పెట్టారుపేద బడుగు బలహీన వర్గాలు పెద్ద పెద్ద చదువులు చదవాలంటే వారికి ఒక కలగా మాత్రమే ఉండేది ప్రతి పేద విద్యార్థి పెద్ద చదువులు చదవాలి అనే ఉద్దేశంతో ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ప్రవేశపెట్టి ఈనాడు హైదరాబాద్ ఐటి రంగం ఇంత డెవలప్ కావడానికి కారకుడయ్యాడు అన్నారు మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి వారి సొంత కాళ్లపై నిలబడేలా చేశారు, భౌతికంగా మన మధ్య లేకున్నా ఇలా ప్రతి ఒక్క పథకంలో ఆయన సజీవంగా ఇప్పటికీ ప్రతి తెలుగు వాడి గుండెల్లో ఉన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు గెరుగంటి రాజనర్సు ఎడబోయిన ప్రభాకర్ , యండి అజాం, పార్టీ సోషల్ మీడియా శంకర్, పార్టీ సీనియర్ నాయకులు లచ్చయ్య లక్ష్మీనారాయణ గౌడ్ రాజు రెడ్డి బంగ్లా రాజు గౌడ్, ఎలుక రాజు, యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్ టేకుమల్ల ప్రవీణ్ , మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనసుల్లోస్థిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి...



**పెబ్బేరు.సెప్టెంబర్02 (మన వార్త ప్రతినిధి)** మహానేత,దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు మంగళవారం పెబ్బేరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... రైతులకు రుణమాఫీ,ఉచిత విద్యుత్,ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి సంక్షేమ పథకాలు అందించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి దేనని అన్నారు.రాజీవ్ ఆరోగ్య శ్రీ తో నిరుపేదలకు కార్పొరేట్ వైద్య అందించడమే కాక రైతు పక్షపాతిగా ఉచిత విద్యుత్, 108 అంబులెన్స్ సర్వీస్ లను ప్రవేశపెట్టి మానసిక అత్యవసర వైద్య సేవలు అందించిన గొప్ప నాయకుడు ప్రజల గుండెల్లో స్తిరస్తాయిగా నిలిచిపోయిన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు,మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడ్,వోాతె రాములు,సురేందర్ గౌడ్,షకీల్,భాను ప్రకాష్ రెడ్డి,రణధీర్ రెడ్డి,సత్యనారాయణ,రాంపురం సహదేవుడు,వెంకటరమణ,జగదీశ్వర్ రెడ్డి,శివసాయి,ఎండి ముస్తాక్,మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పూజలు..



**జమ్మికుంట/హుజురాబాద్ సెప్టెంబర్ 02(మన వార్త ప్రతినిధి):** జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయ, సినీ ప్రముఖులు ఆయనకు సోషల్ మీడియా వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు మరియు హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు పల్లె మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద పాపయ్య పల్లె గ్రామ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. పూజలు అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ అడుగడుగునా సామాన్యుడి పక్షం అణువణువునా సామాజిక స్పృహ మాటల్లో పదును చేతల్లో చేవ జన సైన్యానికి ధైర్యం.మాటకి కట్టుబడే తత్వం. రాజకీయాల్లో విలువలకు పట్టం.. స్పందించే హృదయం. అన్నీ కలిస్తే పవనిజం అని నమ్మే అభిమానుల, కార్యకర్తల, ప్రజల దీవెనలతో మీరు నిండు నూరేళ్లూ బాగుండాలి అని కోరారు.ఈ కార్యక్రమం లో నాయకులు అనిల్, అజయ్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## వర్షాల తాకిడికి దెబ్బ తిన్న ఇండ్లను రోడ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్...



**చేగుంట సెప్టెంబర్ 2 (మన వార్త ప్రతినిధి)** భవిష్యత్తులో జిల్లాలో భారీ విపత్తులను అధిగమించే విధంగా శాశ్వత పరిష్కారం దిశగా నిర్మాణాలు చేపట్టే విధంగా ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం చేగుంట మండలంలోని అనంతసాగర్ గ్రామంలో వర్షాల తాకిడికి దెబ్బతిన్న ఇండ్లను, ఇబ్రహీంపూర్ లో రోడ్డు మరమ్మత్తులకు సంబంధిత రెవెన్యూ, పంచాయతీరాజ్, హౌసింగ్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు వరదల వలన అపార నష్టం వాటిల్లిన మేరకు క్షేత్రస్థాయిలో నష్ట అంచనాలు జరుగుతున్నాయన్నారు ,హవేలీ ఘన్పూర్, శంకరంపేట, రామాయంపేట, చేగుంట పెద్ద మండలాల్లో పెద్ద ఎత్తున వరద నష్టం వలన కల్వర్టులు కాజ్వేలు, రోడ్లు కోతలకు గురైనవని వివరించారు. తాత్కాలిక మరమ్మతులు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లాలో పాక్షికంగా దెబ్బతిన్న ఇల్లు 1000 ఉండగా , పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లు, చాలా చోట్ల ఉన్నాయని అంచనాల ప్రకారం నష్టపరిహారం అందిస్తామని వివరించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సెప్టెంబర్ నెలలో కూడా భారీ వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు అప్రమత్తంగా ఉంటూ వర్షాలు వరదలు వలన వాగులు వంతెనలు వరద ఉధృతితో ప్రమాదకరస్థాయితో ప్రవహిస్తాయని, దాటే ప్రయత్నం చేయకూడదని, స్వీయ నియంత్రణ పాటించాలన్నారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలందరూ బాధ్యతగా వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారిస్తూ నీరు నిలవ లేకుండా చూసుకోవాలని,డెంగ్యూ ,మలేరియా, చికెన్ గున్యా, లాంటి విష జ్వరాలు సోకకుండా ఉంటాయని చెప్పారు. జిల్లాలో వారం రోజులపాటు ప్రత్యేక శానిటేషన్ కార్యక్మాలు నిర్వహిస్తున్నామని పంచాయతీ సెక్రెటరీ, ఆశవర్కర్లు, ఏఎన్ఎం,లు ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహిస్తూ ఎవరికైనా జ్వరాలు ఉంటే చికిత్సల నిమిత్తం పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ స్వీయ నియంత్రణ పాటించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్, సంబంధిత పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం..

**జమ్మికుంట, సెప్టెంబర్ 02(మన వార్త ప్రతినిధి):**మాజి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి 16 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు



మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వైద్యుడిగా సేవలు ప్రారంభించి ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఒక రూపాయికే వైద్యం అందించి పేద ప్రజలకు వైద్యం అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని చెప్పారు. 1978 లో రాజకీయాల్లో ప్రవేశించి ఎమ్మెల్యేగా, ఎంపీగా, ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజా నాయకుడిగా ప్రజల మనస్సులో చిరకాల ముద్ర వేసుకున్న మహా నాయకుడని అన్నారు.బడుగు బలహీన వర్గాలకు ఏమీ లేదు కృషి చేశారని అన్నారు. పేదప్రజల పెదాలపై చిరునవ్వు చూడాలనే లక్ష్యంతో ఆయన ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో రుణమాఫీ ఆరోగ్యశ్రీ 108,రైతాంగానికి ఉచిత విద్యుత్, అలాంటి మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి పెద ప్రజల గుండెల్లో నిలిచారని అన్నారు. మహా నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జీవితం అందరికీ ఆదర్శమని, కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలేరామారావు, మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, గూడపు సారంగపాణి, కనుమల్ల సంపత్,ఎక్కేటి సంజీవరెడ్డి, కనుమల్ల రామకృష్ణ, వంగ రామకృష్ణ ,పెద్ది శివకుమార్, గుడిశాల పరమేశ్వర్, బొమ్మ శ్రీనివాస్, మూడెత్తుల మల్లేష్, మోతే మహేందర్, మీసా రాజయ్య, మరి వీరారెడ్డి,మేడద తిరుపతిరెడ్డి,మూరెడ్ల రమేష్, గడ్డి శ్రీనివాస్, ఆరే రమేష్ రెడ్డి, బోగం పృథ్వీరాజ్, మంకు ఐలయ్య, జక్కు కుమారస్వామి, మారేపల్లి వేణు, మారెపల్లి వంశీ, మురారి రాజు, తాడెం దిలీప్, పైడిపల్లి దేవేందర్, గాండ్ల వెంకటేశ్వర్లు, జలంధర్ రెడ్డి, భోగం చిరంజీవి ,గొట్టే రాజశేఖర్, గూడపు ఓదెలు, ఉప్పుల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనప్రియ నీటి సమస్యపై లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 2 మన వార్త :** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు కౌకూర్ బి ఆర్ ఎస్ నాయకుడు లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో 133 డివిజన్ మచ్చ బొల్లారంలోని కౌకూర్ జనప్రియ ఆర్కేడియా అపార్ట్మెంట్స్ లోని నీటి సమస్యపై హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు.కాలనీవాసులు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను ఎంపీడీకి వివరించాము.సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని అశోక్ రెడ్డి హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో ప్రజలకు తగిన నీటి సరఫరా అందించే దిశగా చర్యలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాసరావు, కొమరయ్య, వెంకటేష్, తిరుపతి,ఆదిత్య,జనప్రియ ఆర్కేడియా నివాసితులు ఈ చర్యకు కృతజ్ఞతలు తెలుపుతూ, సమస్య త్వరలోనే పరిష్కారమవుతుందన్న వ్యక్తం చేశారు.

## జీపి కార్మికురాలు దహన సంస్కారాలకు 10 వేలు అందజేత...



**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 02 (మన వార్తా ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామపంచాయతీ సఫాయి కార్మికురాలు గొడిశెల కనకవ్వ (51) ఆదివారం సాయంత్రం క్యాన్సర్‌తో మృతి చెందారు.సోమవారం ఆమెకు దహన సంస్కారాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో శశికళ కుటుంబ సభ్యులకు రూ.10, వేల రూపాయలు అందజేశారు.సఫాయి సిబ్బంది మరణించినప్పుడు పంచాయతీ నిధుల నుండి దహన సంస్కారాల కోసం సహాయం అందిస్తామని ఎంపీడీవో తెలిపారు.ఈ కార్యక్రమంలో జిపి కార్యదర్శి విజయలక్ష్మి,కారోబార్ కిరణ్,గ్రామ మాజీ సర్పంచ్ మరియు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు చల్ల నారాయణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బదుగు లింగం,వొల్లాల వెంకటేశం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు కంటిపై కునుకు లేకుండా పోతోంది..



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 02 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రానికి మంగళవారం తెల్లవారకముందే రైతులు తరలివచ్చారు.మహిళలు చిన్నపిల్లలను ఎత్తుకొని యూరియా దుకాణాల ముందు క్యూలలో నిలబడి,షాప్ ఎప్పుడు తెరుస్తారో,ఎప్పుడు యూరియా అందిస్తారో అని ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.పంటలకు అత్యవసరమైన ఈ దశలో ఎరువుల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని,రాత్రింబవళ్లు ఆందోళనలో గడపాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.“ఇప్పటికైనా మా బాధలు గుర్తించండి”అంటూ అధికారులు,ప్రజా ప్రతినిధులపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## యూరియా కోసం బారులు తీరిన రైతులు...



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 2(మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలంలో రైతులకు యూరియా తిప్పలు తప్పడం లేదు మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘానికి యూరియా వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న రైతులు ఉదయం ఐదు గంటలకే బారులు తీరారు, ఒక ఆధార్ కార్డు కు ఒకే యురిఎస్ నుంచి అని సూచించడంతో కుటుంబ సభ్యులంతా కూడా యూరియా కోసం క్యూలో నిలబడ్డారు, మహిళల సైతం యూరియా కోసం వచ్చి వరుసలో నిలబడడం జరుగుతుంది, ఇంటి వద్ద ఉన్న పనులన్నీ వదులుకొని చిన్న పిల్లలతో యూరియా కోసం దుకాణాల వద్దకు రావడం జరుగుతుందని పనులు బదులుకొని ఉదయం నుండే యూరియా కోసం పడి కాపులు కాస్తున్నామని మహిళా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి లక్ష్మణ్ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రాథమిక సహకార సంఘానికి యూరియా వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న రైతులు ఉదయం నుండే బారులు తీరడం జరిగిందని, మరో రెండు రోజుల్లో చిన్న శంకరంపేట మండలానికి సరిపడా యూరియా రావడం జరుగుతుందని రైతులు యూరియా కోసం ఎలాంటి ఆందోళన చెందకూడదని ఆయన తెలిపారు.

## స్థానిక పోలీస్ స్టేషన్లో శాంతి కమిటీ సమావేశం...




**-మిలాద్ ఫుల్ నబి పండుగ శాంతియుతంగా జరుపుకోవాలి ఎస్సై సృజన...**

**నార్సింగి సెప్టెంబర్ 2 (మన వార్తా ప్రతినిధి)** మిలాద్ ఉన్ నబీ పండుగ వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నార్సింగి మండల ఎస్ఐ సృజన అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ముస్లిం మతపెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ పండుగ మరియు వినాయక నిమజ్జనం రోజున వస్తున్నందున పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం మత పెద్దలకు సూచించారు.

## భువనగిరి పెద్ద చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్...



**-గణేష్ నిమజ్జనాలకు అధికారుల మార్గదర్శకాలను తప్పనిసరి...**
**-ఆనందోత్సవాల ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనాలు నిర్వహించాలి...**
**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి** భక్తులు వినాయక నిమజ్జనాన్ని నిరాటంకంగా , ఆనందోత్సవాలతో జరుపుకునేందుకు భక్తులు అధికారులు సూచించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు జిల్లా భువనగిరి పట్టణ శివారు లోని పెద్ద చెరువు వద్ద గణేశ్ విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. పెద్ద చెరువు వద్ద విగ్రహాల నిమజ్జనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. చెరువులో నీటిమట్టం పెరిగిన దృశ్య భక్తుల భద్రతకు ప్రాధాన్యతీ భారీ కేడింగ్ పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు చెరువు వద్ద క్రేన్లు , లైటింగ్ , శానిటేషన్ , త్రాగునీరు వైద్య సదుపాయాలు టాయిలెట్లు అన్ని సిద్ధం చేస్తున్నామని తెలిపారు. నిమర్జనానికి తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు. పోలీసు , ట్రాఫిక్ , రెవిన్యూ , మత్య శాఖ , అగ్ని మాపక శాఖ సంబంధిత అధికారులు వారికి కేటాయించిన విధుల్లో సమర్థవంతంగా పాల్గొంటారన్నారు. నిమజ్జనానికి విగ్రహాలను తీసుకొచ్చే సమయంలో కూడా ప్రజలు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా తీసుకురావాలని సూచించారు. నిమజ్జనం అనంతరం బతుకమ్మ పండుగ ని దృష్టిలో పెట్టుకుని చెరువు వద్ద ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఎలాంటి ఏర్పాట్లు చేయక పోతే చాలా ఇబ్బందులు పడతారని తెలిసి ఈ సారి ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు కురుస్తాయని సూచించిన వాతావరణ శాఖ...




**-మండల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ప్రత్యేక అధికారి నీలిమ...**

**నార్సింగ్ సెప్టెంబర్ 2(మన వార్త ప్రతినిధి)** నార్సింగి మండల కేంద్రంలోని రైతు వేదికలో తహశీల్దార్ గ్రేస్ బాయి, ఎంపీడీఓ ఆనంద్ ల ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, మళ్లీ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి నీలిమ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నీలిమ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జరిగిన నష్టాల పై వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామని తెలిపారు. కురిసిన భారీ వర్షాల వల్ల కలిగిన నష్టాల పై శాఖల వారీగా నివేదికను తయారు చేయాలని, నివేదికను కలెక్టరేట్ కు అందిస్తామని అన్నారు. భారీ వర్షాలతో జరిగిన నష్టాలను దృష్టిలో ఉంచుకొని, భారీగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని, తద్వారా ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా జాగ్రత్త పడవచ్చని సూచించారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, విద్యుత్, ఆరోగ్య, ఇరిగేషన్ శాఖ వారు అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు. మండల విద్యాధికారి, అంగన్వాడీ టీచర్లు ఇతర శాఖల వారు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రోగాలు ప్రబలే అవకాశాలు ఉన్నందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, శిధిల గృహాలలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఎప్పటికప్పుడు కూలిన ఇళ్ళు ఇతర నష్టాల పై నివేదికను అందివ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్, ఇరిగేషన్ ఏఈ సాయి కిరణ్, విద్యాధికారి గంగా బాయి, పంచాయతీ రాజ్ ఏఈ అభినవ్, ఆర్డబ్ల్యూఎస్ స్వప్న, అన్ని గ్రామాల పంచాయితీ అర్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బీ ఆర్ ఎస్ నాయకుల ధర్నా...



**జమ్మికుంట, సెప్టెంబర్ 02( మన వార్త ప్రతినిధి):** కాళేశ్వరం కమిషన్ పై సీబిఐ విచారణకు ఆదేశించడాన్ని నిరసిస్తూ మున్సిపాలిటీ మాజి చైర్మెన్ రాజేశ్వరరావు అధ్వర్యంలో బీ ఆర్ ఎస్ నాయకులు జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఆందోళన చేపట్టి నిరసన తెలిపారు.ఆందోళన చేస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకునే సమయంలో పోలీసులకు నాయకులకు తోపులాట జరిగింది.నాయకులనుస్టేషన్ కు తరలించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపన్ని దని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత చర్యలకు పాల్పడుతోందని నాయకులు మండిపడ్డారు. కాలేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతుల ఆర్థికాభివృద్ధికి జీవనాడి అని, ఇలాంటి ప్రాజెక్టును లక్ష్యంగా చేసుకుని దర్యాప్తులు జరపడం అన్యాయం అన్నారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన కేసీఆర్‌ను కించపరచే ప్రయత్నాలను బీఆర్ఎస్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు.అంతర్గతంగా కాంగ్రెస్, బీ జె పి ఒక్కటేనని ఆరోపించారు.త్వరలో కాంగ్రెసు, బీ జె పి లో విలీనం కాబోతుందని జోస్యం చెప్పారు.కెసిఅర్ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. కాంగ్రెసు ప్రభుత్వం రైతులకు యూరియా అందించక రైతులను అరిగోస పెట్టుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టుతారని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ విజయ , కే డీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ రమేష్,జమ్మికుంట మున్సిపల్ మాజీచైర్మన్ తక్కల్ల పల్లి రాజేశ్వర రావు,సొసైటీ చైర్మన్ సంపత్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అరే క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**చందుర్తి, సెప్టెంబర్ 02,మన వార్త.** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో అరే క్షత్రియ సంఘం లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మంగళవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. భక్తులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం, గుగ్గిళ్ళు, పాయసం, పులిహోర సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ, ఆధ్యాత్మిక భావంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని, స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో పెద్దలు, యువత, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి...



**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు....**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.మంగళవారం రోజు వలిగొండ మండలం మందాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయి ఎన్ని నిర్మాణంలో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారుడితో మాట్లాడుతూ బేస్ మెంట్ లెవల్ వరకు డబ్బులు పడాయా అని అడిగితే వాళ్ళు వచ్చాయని కలెక్టర్ కి చెప్పడం జరిగింది. కలెక్టర్ కి ఇందిరమ్మ లబ్ధిదారులు గోడలు నిర్మాణం కూడా పూర్తి చేస్తున్నాం అని చెప్పడం జరిగింది. త్వరగా ఇల్లు పూర్తి చేసుకోవాలి అని తెలిపారు , పంచాయతీ సెక్రటరీ, హౌసింగ్ ఏఈ కూడా ఇంటి నిర్మాణ పనులకు సంబంధించి ఇటుక, ఇసుక కూడా ఇప్పించారు అని తెలిపారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ లింగుస్వామి , హౌసింగ్ ఏఈ కిరణ్ లబ్ధిదారులకు బాగా సహకరిస్తున్నారని వారికి కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వైకల్యాన్ని బట్టి ఉపకరణాల అందజేత




**గజ్వేల్ సెప్టెంబర్ 02 మన వార్త ప్రతినిధి** దివ్యంగా పిల్లల వైకల్యాన్ని బట్టి ఉపకరణాల ఉచితంగా ఇవ్వనున్నట్లు సమగ్ర శిక్ష విభాగం జిల్లా కమ్యూనిటీ మొబైల్ జింగ్ అధికారి రంగనాథ్ తెలిపారు మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బాయ్స్ ఎడ్యుకేషన్ స్కూల్లో భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ సమగ్ర శిక్ష తెలంగాణ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి ఉచిత ఉపకారణాల నిర్ధారణ శిబిరం నిర్వహించారు గజ్వేల్ జగదేపూర్ వర్గల్ కొండపాక ములుగు తొగుట దౌల్తాబాద్ రాయపోల్ కుకునూరుపల్లి మర్కుకు మండలాల నుంచి 60 మంది పిల్లలు హాజరయ్యారు వారికి వైద్యురాలు కోమలా ,విజయ్ వైద్య పరీక్షలు నిర్వహించారు స్పెషల్ ఎడ్ కెటర్ రాజు మన భవిత స్కూల్ ఐ ఇ ఆర్ పీ హరిత వివిధ మండలాలు ఐ ఇ ఆర్ పీ లు స్పెషల్ ఎడ్ కెటర్లు కెపాల్గొన్నారు

## మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలి



**-చంద్రుపట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,పేరూరు పి. హెచ్. సి.ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ టి.ఎస్...**

**వాజేడు సెప్టెంబర్ 2 మనవార్త** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం వాజేడు మండలం టేకుల గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో ఇందిరమ్మ బిల్లులు పడుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు.మంజూరు అయినంత వరకు ఇండ్ల పనులు జరుగుతున్నాయ, ఏఏ దశలో ఉన్నాయని, పనులు జరిగినంత వరకు ఫోటో కాప్చర్ పూర్తి చేశారా అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు కూడా ఇండ్లు పనులు వేగంగా పూర్తి చేయాలని,ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. ఇల్లు రానివారు అధైర్య పడద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారిగా ఇండ్లను మంజూరు చేయబడునని అన్నారు.అనంతరం చంద్రుపట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.విద్యార్థులతో మాట్లాడారు.వంట గదిని మధ్యాహ్న భోజనంను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి స్కూల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. కట్టెల పొయ్యి మీద వంట చేయవద్దని గ్యాస్ పొయ్యి నీ వినియోగించాలని మధ్యాహ్నం భోజనం కార్మికులకు సూచించారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు వంట పాత్రలను తదితర సామాగ్రిని పంపిణీ చేసిన నేపథ్యంలో వాటిని సక్రమంగా వినియోగించుకొని పరిశుభ్రంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.అనంతరం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి కలెక్టర్ మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో ఏ ఒక్క వైద్య ఉద్యోగి నిర్లక్ష్యం వహించకూడదని లేనియెడల వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఆదేశించారు.జిల్లా స్థాయిలో తయారుచేసిన ప్రణాళికల షెడ్యూల్ను , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అమలు చేయాలని, క్షేత్రస్థాయిలో సూపర్వైజర్స్ ప్రణాళికల ప్రకారము కార్యక్రమాల అమలు ఏ విధంగా జరుగుతుందని నిరంతరం పర్యవేక్షించాలని, ఆశా కార్యకర్తలు ప్రతిరోజు 20 ఇంటింటి సందర్శన కావించి జ్వరంతో బాధపడుతున్న వ్యక్తులను గుర్తించి వారికి మందు బిల్లులను ఇచ్చి,రెండు రోజులైనా కూడా జ్వరము తగ్గకుండాట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలని తెలిపారు. అత్యవసర మందులతో పాటు ఇతర ఔషధాలను నిల్వ ఉంచుకోవాలని తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్ మందుల గదిని ఇన్ పేషెంట్ వార్డులను రూములను సందర్శించి రిజిస్టర్ లను రికార్డులను తనిఖీ చేశారు. పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్క వైద్యులనీతో వైద్య సేవలు అందించడంలో ఒత్తిడిని తగ్గించడానికి, ఒక మెడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ను ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎం పి ఓ శ్రీకాంత్, ఎం ఈ ఓ వెంకటేశ్వర్లు, పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాహీల్, ఆర్ ఐ కుమార స్వామి, పి ఆర్ ఏ ఈ ప్రభాకర్, ఆరోగ్య విస్తరణ అధికారి వేణుగోపాల కృష్ణ , ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని తల్లి అంత్యక్రియలో పాల్గొన్న ఎన్ సీ సంతోష్



**గజ్వేల్ సెప్టెంబర్ 02 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆర్యవైశ్య నాయకుడు శివునూరి బిక్షపతి మాతృమూర్తి రామమణి అకాల మరణం చెందారు విషయం తెలుసుకున్న సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి,మృతురాలి అంత్యక్రియలో పాల్గొని పాడే మోసిన ఎన్.సి సంతోష్ మాట్లాడుతూ పుట్టిన వారికి మరణం తప్పదని, ఎవరైనా మరణిస్తే విషయం తెలుసుకొని వారి అంత్యక్రియలో పాలు పంచుకోవాలని, విషాదంలో ఉన్న కుటుంబానికి భరోసా ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు, అంత్యక్రియల్లో అన్ని దగ్గరుండి సాంప్రదాయ పద్ధతిలో పూర్తి చేయించిన అయిత సత్యనారాయణ, ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు

## పల్లె దవాఖానను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...



**-వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలి...**

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి** వైద్యులు , సిబ్బంది అందు బాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో పల్లె దవాఖాన ను కలెక్టర్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రి విధులకు ఎంత మంది సిబ్బంది హాజరు అయ్యారని , ఎంత మంది సిబ్బంది హాజరు కాలేదని అటెండెన్స్ రిజిస్టర్ చెక్ చేశారు. రోజు ఆసుపత్రి ఓపికి ఎంత మంది పేషెంట్లు వస్తార అని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. గత నెలలో ఈ దవాఖాన పరిధిలో ఎన్ని ఈ డిడి లు ఉన్నాయి , అందులో ఎన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగాయి , ప్రైవేటు లో ఎన్ని జరుగాయఅడిగి తెలుసుకున్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో డెలివరీ అయినా బాలింత తో ఫోన్ లో మాట్లాడారు. ప్రైవేట్ ఆసుపత్రి కి ఎందుకు వెళ్ళారని , మన జిల్లా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నారని , ప్రైవేట్ కి వెళ్తే వేల డబ్బులు ఖర్చు అవుతాయ అన్నారు. అనంతరం పంచాయతీ సెక్రటరీ తో మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు పూర్తి అయ్యాయని , నీరు నిలిచిన చోట ఆయిల్ బాల్స్ వేసరా అని , గ్రామం దోమలు ప్రభలకుండా ఫాగింగ్ చేశారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్ వాడి టీచర్ తో మాట్లాడుతూ రోజు ఎంత మంది పిల్లలు అంగన్వాడీ కేంద్రానికి వస్తున్నరని , ఎంత మంది గర్భిణిలు, బాలింతలు వస్తున్నారని అడిగి తెలుసు కున్నారు.అందరికీ రోజు పాలు , గుడ్డు , భోజనం పెడుతున్నార అని అన్నారు.గ్రామంలో కొత్త గా ఓటర్లు ఎంత మంది అప్లై చేసుకున్నారు , మరణించిన వారి ఓట్లు తొలగించార అని అడిగి తెలుసు కున్నారు. గ్రామంలో కొత్త ఓటర్ల జాబితా విడుదల చేశార అని అడిగారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలి...



**-పల్లె దవాఖాన ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...**
**-వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారం మండలం మైలారం గ్రామంలో పల్లె దవాఖాన ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఆసుపత్రి కి రోజు సిబ్బంది సమయానికి రావాలని చెప్పారు.రోజు ఓపి ఎంత మంది వస్తుంటారు అని అడిగారు. గ్రామంలో జ్వరాలు ఎక్కువగా ఉన్నాయా , మరి ఎక్కువగా ఇబ్బంది పడితే భువనగిరి జిల్లా ఆసుపత్రి కి పంపించాలి అన్నారు. ఈ ఆసుపత్రి పరిధిలో ఈ నెల ఈ డి డి లు ఎన్ని ఉన్నాయో తెలుసుకున్నారు. అన్ని కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ అయ్యేల చూడాలని అన్నారు.

# గుణాత్మక విద్య అందించుటలో మండలము ముందు ఉండాలి



**-హసన్పర్తి మండల విద్యాశాఖ అధికారి ఏ.శ్రీనివాస్...**
**-స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులకు జరిగిన శిక్షణ...**

**హసన్ పర్తి సెప్టెంబర్ 02(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల పరిషత్ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి ఏ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ విద్యాలయ హరిత విద్యాలయ రేటింగ్స్‌కు అన్ని పాఠశాలలు తప్పనిసరిగా అప్లై చేయాలని ఆయన సూచించారు.ఎంపికైన పాఠశాలలకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా ఒక లక్ష రూపాయల బహుమతి అందజేస్తుందని తెలిపారు.అదేవిధంగా,ప్రతి పాఠశాల నుండి కనీసం ఐదుగురు విద్యార్థుల ఇన్‌స్పైర్ నామినేషన్లు తప్పనిసరిగా రిజిస్టర్ చేయాలని సూచించారు.విద్యార్థులకు గుణాత్మక విద్య అందించేందుకు లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం ఎల్ఐ ఎఫ్ మరియు ఫౌండేషనల్ లిటరసీ,న్యూమరసి ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.ఈ శిక్షణలో రిసోర్స్ పర్సన్లుగా ఎల్లాపూర్ ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్,ఎంపిపిఎస్ కోమటిపల్లి ఉపాధ్యాయులు నరేష్ స్వామి వ్యవహరించారు.ఇన్‌స్పైర్ మండల కోఆర్డినేటర్ పసియుద్దీన్ ఇన్‌స్పైర్ నామినేషన్ల రిజిస్ట్రేషన్‌పై మార్గదర్శకాలు ఇచ్చారు.కార్యక్రమంలో ప్రత్యేకంగా, మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక,ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఐడెంటిటీ కార్డులు అందజేశారు. ఈ ఐడీ కార్డులు హసన్పర్తి మండల ప్రాథమిక పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు చాడ సుదర్శన్ రెడ్డి ఆర్థిక సహాయంతో అందజేయబడ్డాయి.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమాదేవి, సంపత్,రవికుమార్,రవీందర్‌తో పాటు ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

# వివేకనంద కాలనీలో ఘనంగా కుంకుమార్చన...



**ఇల్లంతకుంట సెప్టెంబర్ 02 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వివేకానంద కాలనీలో కొలువైన శ్రీ గణనాథుడి సన్నిధిలో మంగళవారం రోజున కుంకుమార్చన కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 30 మంది మహిళలు పాల్గొని గణనాథునికి కుంకుమార్చన నిర్వహించారు.దాదాపు గంటకు పైగా కొనసాగిన ఈ కార్యక్రమంలో మహిళలంతా ఉపవాస దీక్షతో పాల్గొని,భక్తిపార్వశ్యంతో గణనాథుని ఆరాధించారు.వేద మంత్రాల ఘోష మధ్య భక్తులు కుంకుమార్చన జరిపి శ్రీ గణనాథుని ఆశీస్సులు పొందారు.తదనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు,కాలనీ వాసులు,యువజన సంఘాల సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను సాధిద్దాం....



**-స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి** డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అధికార స్వగృహంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు సాధించాలన్నారు. పేద ప్రజలకు మేలు చేయాలనే తపన మాటకు కట్టుబడే మనస్తత్వం ఆప్యాయత కలబోసిన దరహాసం వైఎస్సార్ సొంతమన్నారు. నేడు ఆ మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి వర్ధంతి నివాళులర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఆరోగ్య ఖర్చులకు ఆర్థిక సహాయం



**వెంకటాపురం సెప్టెంబర్ 2 మనవార్త** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని విరభద్రవరం గ్రామంలో గత సంవత్సర కాలంగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతు ఉండటానికి సరైన ఇల్లు కూడా లేక ఇబ్బంది పడుతున్న కాసుల ఉదయకు,పెద్దల లక్ష్మయ్య కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలని విషయం తెలుసుకున్నా గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయం కింద కుటుంబ సభ్యులకు 6500 రూపాయలు,50 కేజీల రైస్ బ్యాగ్ అందజేసారు.నీరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం సుధాకర్,మాసాని మంగమ్మ, కొక్కురి పుల్లమ్మ, మడకం నాగమ్మ,కొక్కురి రాజు,మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు,సోలం సతీష్, బంద రాములు,పొనగంటి కృష్ణారావు,పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు,ఎక్కిపోయిన సాయికిరణ్,దర్రాజు గురుమూర్తి,మంచెర్ల నరేష,బట్ట పురుషోత్తం, బంద శ్రీకాంత్, కొప్పుల ప్రసాద్, కుంట సందీప్,కుంట సంపత్, బట్ట రాంబాబు,కుంట నరసింహారావు, సోలం నాగేశ్వరరావు,మాసాని నాగేశ్వరరావు,కొక్కురి కిషోర్, మంచెర్ల వెంకటేశ్వరరావు గ్రామస్తులు బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులను పాల్గొని అభినందించారు.

# రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా




**ఏటూరునాగారం సెప్టెంబర్ 2 మనవార్త** జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ఏటూరు నాగారం ఐటిడిఏ కు చేరుకోగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండ నుండి ఏటూరు నాగారం ఐటిడిఏ కార్యాలయం వద్దకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య,కమిటీ సభ్యులు చేరుకోగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులు మొక్కను అందించి ఘనంగా స్వాగతం పలికారు.రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ వెంకటయ్య, సభ్యులతో జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పి ఓ సమావేశమయ్యారు.

# కంటి నిండా నిద్ర లేదు కడుపునిండా బువ్వలేదు యూరియా గోస తప్పడంలేదు...



**-యూరియా కోసం వడిగావులు కాస్తున్న రైతుల ఆవేదన...**

**నార్సింగి సెప్టెంబర్ 2 (మన వార్త ప్రతినిధి)** యూరియా కోసం రైతన్నలకు కష్టాలు తప్పడం లేదు. పొద్దు గూకే సమయానికే యూరియా దుకాణాల ముందు ఆడ మగ అనే తేడా లేకుండా లైన్ లో గంటల తరబడి నిలబడటం, యూరియా సంచి దొరికితే సంతోషంగా వెనుదిరగడం, లేదా ఆక్రోశం, ఆవేదనతో వెనుదిరగడం మండలం లో ఈ మధ్య సర్వసాధారణం అయిపోయింది ఒక పక్క గత మూడు రోజులలో( ఆదివారం నుంచి మంగళవారం వరకు) మండల కేంద్రం లోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం తో పాటు ప్రైవేట్ ఎరువుల దుకాణానికి 4 లారీల యూరియా లోడ్ వచ్చినా రైతులకు సరిపోవడం లేదు. సోమవారం మండల కేంద్రం వద్ద జాతీయ రహదారి 44 పై రైతులు యూరియా కోసం ఆగ్రహించిన రైతులు ఆందోళన చేపట్టారు. మంగళవారం ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం వద్ద యూరియా లోడ్ వస్తుందన్న సమాచారం తో లోడ్ రాక ముందే రైతులు పెద్ద సంఖ్యలో లైన్ ఏర్పాటు చేసుకుని నిలబడ్డారు. ఈ క్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం వద్దకు చేరుకుని యూరియా కోసం వచ్చిన రైతుల వివరాలను నమోదు చేసి టోకెన్లు అందించగా దుకాణ యజమాని యూరియా పంపిణీ చేశారు. స్థానిక తహశీల్దార్ గ్రేస్ బాయి యూరియా సరఫరా ను పర్యవేక్షించారు. అనంతరం గ్రేస్ బాయి మాట్లాడుతూ గత మూడు రోజులుగా మండలానికి నిరంతరాయంగా యూరియా సరఫరా జరుగుతుందని, ఈ రోజు కూడా 450 బస్తాల యూరియా రావడం జరిగిందని, బుధవారం మరో 450 బస్తాల యూరియా వస్తుందని ఆమె తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సరిపడా యూరియా ఖచ్చితంగా పంపిణీ జరుగుతుందని గ్రేసి బాయి అన్నారు

# మాజీ ఎంబీసీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమం



**మేడ్చల్ మల్కాజిగిరి, జిల్లా సెప్టెంబర్ 2 మన వార్త :** అల్వాల్ సర్కిల్ లోని 133 డివిజన్ కౌకూర్ లో మాజీ ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కౌకూర్‌లో న్యూలైఫ్ అనాధ వృద్ధాశ్రమం నివాసితులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వృద్ధులు, నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేస్తూ, సామాజిక సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు జరగడం హర్షణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు చెలిమెల మహేష్,జావీద్,ప్రశాంత్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్,సామాజిక సేవకుడు డాక్టర్ నర్ల సురేష్,నందికంటి శ్రీధర్ సామాజిక సేవ పట్ల ఎప్పటికప్పుడు కృతనిశ్చయంతో ముందుండి పనిచేస్తారని, పేదలు, నిరుపేదలకు అండగా నిలుస్తారని నాయకులు తెలిపారు.

# భారీగా పట్టుబడిన గంజాయి

**వరంగల్ సెప్టెంబర్ 02(మనవార్త ప్రతినిధి):**సోమవారం న డ్రగ్ కంట్రోల్ టీం వరంగల్ మరియు ఎస్సై ఖానాపూర్ కి




చిలకమ్మ నగర్ దాటిన తర్వాత ఎడమవైపు ఉన్న చిలుకలగుట్ట ఏరియాలో తెల్లని బస్తా సంచులు గుట్టపై నుంచి కిందకు దించుతున్నారు అని సమాచారం రాగ,ఇట్టి సమాచారం పైడ్రగ్ కంట్రోల్ టీంమరియు ఎస్సై ఖానాపూర్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లి చూడగా,అక్కడ నలుగురు వ్యక్తులు నాలుగు గంజాయి సంచులు, ఒక నెంబర్ ప్లేట్ లేని పల్సర్ బండి ఉండగా, వెంటనే వారిని అదుపులో తీసుకొని పంచుల సమక్షంలో నలుగురిని విచారణ చేయగా వారి వివరాలు 1) అందాల పాండు రెడ్డి పాండు నాయుడు, 2) గుల్లారి మునిరాజ్, తండ్రి: జగన్నాథ్,3) కొప్పు కోటయ్య, తండ్రి: సన్నాసిరావు మరియు 4) భూక్య సాయికుమార్ అలియాస్ సాయి, తండ్రి: నాగులు అని తెలిపి కూలీ. వ్యవసాయం పనులు చేయడం వలన వచ్చే డబ్బులు జీవనానికి సరిపోకపోవడంతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని.గత కొన్ని రోజుల నుండి రమేష్ గిల్లమడుగుకు మరియు మజ్జి కృష్ణ ఇద్దరు గంజాయిని అమ్ముతుంటారు.విరు చెప్పిన విధంగా గంజాయినివెహికిల్ లోడ్ చేస్తే వారికి ఎక్కువ మొత్తం డబ్బులు ఇస్తానని చెప్పగా,పాండు రెడ్డి, మునిరాజ్, కోటయ్య, నాయేని రమేష్ లు సరే ఒప్పుకోని, గత కొంతకాలంగా వాళ్లు చెప్పిన స్థలంలో చెప్పిన విధంగా గంజాయి వెహికల్ లోడ్ చేసేవారు. దానికి గాను వారికి ఒక్కొక్కరికి 10,000 రూపాయలు ఇచ్చేవారు. ఇదేక్రమములో గుర్రాలు రమేష్ తాను గుర్రాలు గ్రామం ఇంకా సమీప అడవులలో పండించిన గంజాయిని కొని కూలీల ద్వారా కలిమల ఏరియా నుండి ఆంధ్ర బార్డర్ లోని మెయిన్ రోడ్డుకు చేరవేసి అక్కడినుండి దానిని అమ్మేవాడు,రమేష్ గుర్రాలూరులోనే ఉండేవాడు రమేష్ తరపున మజ్జికృష్ణ గంజాయిని కొనేవాళ్లకు అమ్మి డబ్బులు తీసుకుని వీరికి కూలి డబ్బులు ఇచ్చేది, మిగతా డబ్బులు రమేష్ కు ఇచ్చేవాడు. ఇదే క్రమములో తేదీ 21.08.2025 రోజున60 గంజాయి ప్యాకెట్లను సాయికుమార్ తీసుకువచ్చిన కారులో నింపినారు.అదే విధంగా. తేదీ 27.08.2025 రోజున రమేష్ మరియు కృష్ణ ఫోన్ చేసి ట్రాలీలో గంజాయి లోడ్ చేసేది ఉన్నది రమ్మని చెప్పగా,పాండు, మునిరాజ్, కోటయ్యమరియు నాయిని రమేష్ లము కలిసి తులసిపాక మెయిన్ రోడ్ లో రమేష్ వద్దకు వెళ్లగా,తేది 28.08.2025 రోజున తులసిపాక మెయిన్ రోడ్ ప్రక్కన అడవిలో దాచిపెట్టిన గంజాయిని చూపించి నంబర్ లేని ట్రాలీలో లోడ్ చేయమని రమేష్ చెప్పనాడు,వారు చెప్పిన విధంగా గంజాయిని అట్టి ట్రాలీలో లోడ్ చేసిన తరువాత అప్పుడు రమేష్ వీరితో మీరు నలుగురు కలిసి ఇదే ట్రాలీలో వెళ్లిగంజాయిని సాయికుమార్ కు అప్ప చెప్పి రమ్మని చెప్పగా ఇవె కాకుండా ఇంక గుట్ట పైన ఇంక 19 గంజాయి మూటలు ఉన్నాయి అని చెప్పి మేము వారితో పాటు గుట్ట పైకి వెళ్తే గంజాయి దాచిపెట్టిన ప్రదేశాన్ని చూపిస్తామని చెప్పగా, పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి స్వాదినపరుచుకున్న మొత్తం 23 సంచులలో గంజాయి బరువు 763.845 గ్రమ్స్, ఇట్టి మొత్తం ఎండు గంజాయి విలువ, కేజీ . 50,000. చొప్పున, మొత్తం . 3,81,92250. ఉంటుంది. నేరస్తులను తదుపరి చట్టరీత్యా తగు చర్య నిమిత్తంకేసు నమోదు చేసినారు.గంజాయి ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి,డ్రగ్స్ కంట్రోల్ టీం ఇన్స్ స్పెక్టర్ సతీష్,ఆర్.ఐ శివాకేశవులు,ఏఏ ఓ సల్మాన్ పాషా,అర్. ఎస్.ఐ లు పూర్ణ చందర్, మనోజ్,నాగరాజు,ఏ. ఎస్. ఐ సుబ్బిరామిరెడ్డి,కానిస్టేబుళ్ళు నజీర్ అహ్మద్, రజాన్ పాషా,రబ్బానీ, అమరేశ్వర్,రాజ్ కుమార్,జావీద్, రమేష్,సృజన్,బాలాజీ,రాంచందర్ లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# కొత్త లోక జోరు ఎక్కడి దాకా



మలయాళంలో ఏమో కానీ కొత్త లోక విడుదలకు రెండు రోజుల ముందు వరకు తెలుగులో అస్సలు బజ్ లేదు. ట్రైలర్ వచ్చాక ఒక వర్గం ఆడియన్స్ లో అంచనాలు ఏర్పడ్డాయి కానీ ఏ మేరకు ఆకట్టుకుంటుందనే అనుమానాలు జనాల్లో లేకపోలేదు. టైటిల్ రోల్ పోషించిన కళ్యాణి ప్రియదర్శన్ కి ఇక్కడ పెద్ద ఇమేజ్ లేదు. నిర్మాత దుల్కర్ సల్మాన్ అనే విషయం మన ప్రేక్షకులకు రిజిస్టర్ కాలేదు. సితార సంస్థ డిస్ట్రిబ్యూషన్ తీసుకోవడంతో చెప్పుకోదగ్గ రిలీజ్ దక్కింది. అది కూడా హడావిడిగానే. ఫ్లాట్ స్క్రీన్లు ఉన్న మల్టీప్లెక్సులకు మొదటిరోజు సరైన ప్రింట్ చేరకపోవడంతో తెరకు నాలుగు వైపులా నలుపు మధ్య సినిమా చూశారు. తర్వాత ఈ సాంకేతిక సమస్యను సరిచేశారు. వసూళ్ల విషయానికి వస్తే పోటీలో ఉన్న స్ట్రెయిట్ సినిమాల కంటే కొత్త లోక చాలా మెరుగ్గా పెర్ఫార్మ్ చేసింది. ఏపీ తెలంగాణ కలిపి సుమారు మూడు కోట్ల దాకా గ్రాస్ వచ్చి ఉండొచ్చని ట్రేడ్ రిపోర్ట్. ఇది చాలా పెద్ద మొత్తం. స్టార్లు లేని ఫాంటసీ మూవీకి ఇంత ఆదరణ దక్కడం మాటలు కాదు. అయితే నగరాలు, పెద్ద పట్టణాల్లో స్ట్రాంగ్ గా ఉన్న కొత్త లోక కింది సెంటర్లలో చెప్పుకోదగ్గ స్థాయిలో ఆడియన్స్ ని రాబట్టలేకపోతోంది. కంటెంట్ మాస్ కి చేరేది కాకపోవడంతో రీచ్ పరిమితం అవుతోంది. ఈ రోజు సోమవారం నుంచి ఆక్యుపెన్సీలు బాగా తగ్గిన వైనం బుకింగ్స్ లో కనిపిస్తోంది. రాబోయే శుక్రవారం మూడు చెప్పుకోదగ్గ రిలీజులు ఉండటంతో కొత్త లోకకు ఈ నాలుగు రోజులు కీలకం కానున్నాయి. వీలైనంత రాబట్టుకుని సేఫ్ అయిపోవాలి.


# కథ ముందే చెప్పేస్తే ఎలా?



హారర్ సినిమాల్లో ఒక ట్రెండ్ సెట్ చేయడానికి కారణమైన వాళ్లలో రామ్ గోపాల్ వర్మ ఒకరు. అజయ్ దేవగన్, ఊర్మిళాతో తీసిన భూత్ ఇప్పటికీ కల్ట్ మూవీగా సినీ ప్రియులు చెప్పుకుంటారు. ఆ తర్వాత ఇదే జానర్ లో పదే పదే సినిమాలు తీయడంతో జనాలకు మొహం మొత్తేసింది. తనలో రియల్ ఫిలిం మేకర్ ని పక్కకు తోసేసి కొంత కాలం పొలిటికల్ అజెండా మూవీస్ తీయడం, అవి ఏకంగా పోలీస్ కేసుల దాకా వెళ్లడం వేరే కథ. శివ, రంగీలా, సత్య లాంటి పాత్ బ్రేకింగ్ బ్లాక్ బస్టర్స్ ఇచ్చిన డైరెక్టర్ ఇప్పుడిలా కావడం పట్ల బాధపడని మూవీ లవర్ ఉండడు. అలాని ఆయన ప్రయత్నాలు చేయడం ఆపట్లేదు.రామ్ గోపాల్ వర్మ కొత్త చిత్రం పోలీస్ స్టేషన్ మే భూత్ ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది. ఇవాళ కథేంటో చెప్పేస్తూ వర్మ ఒక ట్వీట్ పెట్టారు. కరుడుగట్టిన గ్యాంగ్ స్టర్ ని ఒక ఎన్కౌంటర్ స్పెషలిస్ట్ కాల్చి చంపేస్తాడు. దీంతో పగబట్టిన ఆ డాన్ ఆత్మ తిరిగి వచ్చి పోలీస్ స్టేషన్ లో ఉన్న ఆ అధికారితో పాటు మిగిలిన వాళ్ళను వేధించడం మొదలుపెడుతుంది. దెయ్యం కాబట్టి చంపడం సాధ్యం కాదు. మరి ఏం చేసి దాన్ని ఆట కట్టిస్తారో తెరమీద చూడాలి. హాలీవుడ్ లో ఒకప్పుడు సెన్సేషన్ సృష్టించిన చైల్డ్స్ ప్లేలోని బొమ్మ దెయ్యాన్ని స్ఫూర్తిగా తీసుకుని వర్మ దీన్ని రాసుకున్నట్టు మోషన్ వీడియో చూస్తే అర్థమైపోతుంది. అరటిపండు ఒలిచినట్టు ఇంత స్పష్టంగా వర్మ స్టోరీ చెప్పేశారు కాబట్టి దానికి అనుగుణంగా ప్రిపేరై థియేటర్ కు రావాలన్న మాట. ఒకప్పటిలా వర్మకు బ్రాండ్ పని చేయడం లేదు.

# మహిళా క్రికెట్‌పై కాసుల వర్షం

## భారీగా పెరిగిన వరల్డ్‌కప్ ప్రైజ్‌మనీ




మహిళా క్రికెట్‌పై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) కాసుల వర్షం కురిపించనుంది. భారత్, శ్రీలంక క్రికెట్ బోర్డులు మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ వరల్డ్‌కప్ కోసం ప్రైజ్‌మనీని ఐసిసి అనూహ్యంగా పెంచేసింది. పురుషుల 2023 వరల్డకప్ కంటే ఈసారి మహిళల ప్రపంచకప్‌నకు అధిక ప్రైజ్‌మనీని కెటాయించడం గమనార్హం. గతంలో మహిళల వరల్డ్‌కప్‌కు కేటాయించిన నగదు బహుమతి కంటే ఈసారి మూడు రెట్లు అధికంగా ప్రైజ్‌మనీని ఐసిసి ప్రకటించింది. ఈసారి వరల్డ్‌కప్ టోర్నమెంట్ ప్రైజ్‌మనీని 13.88 మిలియన్ డాలర్లు కేటాయించింది. గతంతో పోల్చితే ఇది మూడు రెట్లు అధికం. అప్పట్లో 3.5 మిలియన్ డాలర్లను మాత్రమే ఐసిసి ప్రైజ్‌మనీగా ప్రకటించింది. ఈసారి ప్రైన్‌మనీని ఊహించని రీతిలో పెంచింది. వరల్డకప్ విజేతగా నిలిచే జట్టుకు రూ. 39.50 కోట్లు ప్రైజ్‌మనీగా అందిస్తారు. రన్నరప్ టీమ్‌కు రూ. 19.78 కోట్లు నగదు బహుమతిని అందజేస్తారు. ఇక సెమీస్‌కు చేరే జట్లకు చెరో రూ. 9.75 కోట్ల చొప్పున చెల్లిస్తా రు. ఐదు, ఆరు స్థానాల్లో నిలిచే జట్లకు రూ. 4.50 కోట్లు, ఏడు, ఎనిమిది స్థానాల్లో నిలిచే టీమ్‌లకు రూ. 2.20 కోట్ల చొప్పున అం దిస్తారు. ఇక వరల్డ్‌కప్‌లో ఆడిన ప్రతి జట్టుకు అదనంగా రూ. 2 కోట్లను చెల్లిస్తారు.

# కొత్త కాంతార 100 కోట్లు చేస్తుందా ?



వచ్చే నెల అక్టోబర్ 2 విడుదల కాబోతున్న కాంతార చాప్టర్ 1 అప్పుడే అంచనాల పరంగా ఎంత ఎత్తులో ఉందో బిజినెస్ రూపంలో చూపిస్తోంది. హొంబాలే ఫిలిమ్స్ నిర్మించిన ఈ విజువల్ గ్రాండియర్ ని హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి చాలా రిస్కులు చేసి తీశాడు. మధ్యలో ఎన్నో ఆటంకాలు, ప్రమాదాలు జరిగాయి. అయిన నెరవకుండా పూర్తి చేశాడు. కాంతార మొదటి భాగం కేవలం పదహారు కోట్లలో తీస్తే ఇప్పుడీ ప్రీక్వెల్ ఏకంగా రెండు వందల కోట్ల దాకా ఖర్చు పెట్టించిందని బెంగళూరు టాక్. నిజమెంతో తెలిసేది థియేటర్ లో కంటెంట్ చూశాకే అయినా మేకింగ్ వీడియోలను బట్టి ప్రొడక్షన్ ఎంత గ్రాండ్ గా ఉందో అర్థం చేసుకోవచ్చు.ఇక ఏపీ తెలంగాణకు సంబంధించిన హక్కుల నుంచి కాంతార చాప్టర్ 1 వంద కోట్లకు పైగానే బిజినెస్ ఆశిస్తోందట. రికవరబుల్ అడ్వాన్స్ పద్ధతి మీద అమ్మకాలు జరుగుతాయని ట్రేడ్ టాక్. ఒక్క నైజామ్ నుంచే 40 కోట్లు అంటే మాములు విషయం కాదు. టయర్ 1 స్టార్ హీరోలకు మాత్రమే ఈ రేట్ పలుకుతుంది. ఆంధ్రా 45 కోట్లు, సీడెడ్ 15 కోట్లు కోట్ చేసినట్టుగా సమాచారం. కొంచెం అటూఇటూ ఈ నెంబర్లకే డీల్స్ క్లోజ్ అవ్వొచ్చని టాక్. బ్రేక్ ఈవెన్ దాటేసి లాభాలు రావాలంటే తెలుగు రాష్ట్రాల నుంచే ఎంతలేదన్నా నూటా డెబ్భై కోట్లకు పైగా గ్రాస్ రావాల్సి ఉంటుంది. ఎక్స్ ట్రాడినరి టాక్ వస్తేనే అది సాధ్యం. కానీ నిజంగా అంత డిమాండ్ ఉందా అనేది ఇంకొద్ది రోజులు వేచి చూస్తే క్లారిటీ వస్తుంది. పవన్ కళ్యాణ్ ఓజి వచ్చిన సరిగ్గా వారం రోజులకే కాంతారా చాప్టర్ 1 రిలీజ్ కానుండటం ఆసక్తికర పరిణామం. ఇంత తక్కువ గ్యాప్ లో రెండు క్రేజీ ప్యాన్ ఇండియా మూవీస్ తలపడటం అరుదుగా జరుగుతుంది. ఒకపక్క ఓజి మీద బయ్యర్లు భారీ ఆశలు పెట్టుకుని ఉన్నారు.

# కనిపించను కానీ వినిపిస్తా..



అదేంటో అనుష్క బయటకి మాత్రం రానంటోంది. నిర్మాతేమో ముందే చేసుకున్న అగ్రిమెంట్ అంటారు. దర్శకుడేమో స్వీటీ కటవుట్ చాలు తను రానవసరం లేదంటారు. అయినా ఇప్పుడున్న పరిస్థితుల్లో నేరుగా హీరో హీరోయిన్లు జనాలను కలుసుకుంటేనే ఓపెనింగ్స్ రావడం కష్టమైపోయింది. అలాంటిది టైటిల్ రోల్ పోషించి తన మీదే బిజినెస్ జరుపుకున్న ప్యాన్ ఇండియా మూవీకి అనుష్క దూరంగా ఉండటం విచిత్రమే. గతంలో మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి టైంలోనూ ఇదే కట్టుబాటు పాటించినప్పటికీ నవీన్ భారం తీసుకున్నాడు కాబట్టి ఇబ్బంది కలగలేదు. కానీ ఘాటీకి ఆ అవకాశం లేదు.దీంతో అనుష్క కనిపించను కానీ వినిపిస్తాను అంటోంది. దగ్గుబాటి రానాతో టెలిఫోన్ ఇంటర్వ్యూ ఇచ్చింది. మిర్చి ప్లస్ ఎఫ్ఎం ద్వారా హీరో విక్రమ్ ప్రభుతో కలిసి ఆడియో కాన్వర్ జేషన్ చేయబోతోంది. మీడియా ప్రతినిధులకు కూడా ఇదే తరహాలో శ్రవణ సంభాషణలు చేయబోతున్నట్టు సమాచారం. ఇది ఎంత వరకు ఉపయోగపడుతుందో చెప్పలేం. ఎందుకంటే అభిమానులకు నేరుగా అనుష్కని చూస్తే వచ్చే కిక్కు కేవలం వింటే రాదు. నవ్వినా, ఎమోషనల్ అయినా అవన్నీ విజువల్ చూస్తేనే ఫీలవ్వగలం కానీ వింటే కాదు. అందులోనూ హైదరాబాద్ లాంటి నగరాల్లో తప్ప ఎంఎఫ్ చానెల్స్ బిసి కేంద్రాల్లో పాపులర్ కాదు. సెప్టెంబర్ 5 ఇంకో నాలుగు రోజులే ఉంది కాబట్టి ఘాటీకి ఈ టైం కీలకం కానుంది. లిటిల్ హార్ట్స్, మదరాసి కాంపిటీషన్ ఉన్నప్పటికీ బడ్జెట్, కాన్వాస్ పరంగా అనుష్కదే పెద్ద చేయి కాబట్టి ఓపెనింగ్స్ వరకు నిర్మాతలు ధీమాగా ఉన్నారు. కంటెంట్ కనక మెప్పిస్తే జనాలు థియేటర్లకు వస్తారు.

# బీసీసీఐ బూమ్రాకు నష్టపరిహారం ఇవ్వాల్సిందే..



భారత్, ఇంగ్లండ్ మధ్య జరిగిన ఆండర్సన్-టెండూల్కర్ సిరీస్ తర్వాత ఫాస్ట్ బౌలర్ల వర్క్‌లోడ్ పై చర్చలు ఊపందుకున్నాయి. ఈ టెస్ట్ సిరీస్‌కు ముందుగానే టీమిండియా సెలెక్టర్లు బుమ్రా ఐదు టెస్టుల్లో కేవలం మూడు మాత్రమే ఆడతాడని ప్రకటించారు. ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్ ముగిసే సమయానికి అదే జరిగింది. ఇప్పుడు టీమిండియా మాజీ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్, జస్ప్రీత్ బుమ్రాకు నష్టపరిహారం ఇవ్వాలని సూచించారు. టైమ్స్ ఆఫ్ ఇండియా బాంబే స్పోర్ట్ ఎక్స్ఛేంజ్ పోడ్‌కాస్ట్‌లో భరత్ అరుణ్ మాట్లాడుతూ.. జట్టులో ఫాస్ట్ బౌలర్లు సేఫ్‌గా ఉండడం చాలా ముఖ్యం అని అన్నారు. బ్యాట్స్‌మెన్‌లు, స్పిన్నర్లు అన్ని ఫార్మాట్‌లలో ఆడగలరు.. కానీ ఫాస్ట్ బౌలర్లకు ఇది సాధ్యం కాదు అని ఆయన అభిప్రాయపడ్డారు. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌కు ముందు బుమ్రా ఐపీఎల్ ఆడకూడదని, అతనికి ఈ సీజన్ నుంచి విశ్రాంతి ఇవ్వాల్సి ఉందని భరత్ అరుణ్ అన్నారు. జస్ప్రీత్ బుమ్రా లేదా ఇతర ఫాస్ట్ బౌలర్లకు ముఖ్యమైన సిరీస్‌కు ముందు కంప్లీట్ రెస్ట్ ఇవ్వాలని భరత్ అరుణ్ అభిప్రాయపడ్డారు. దీనితో పాటు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) వారికి తగిన నష్టపరిహారం కూడా ఇవ్వాలని ఆయన సూచించారు. "బీసీసీఐ ఆటగాళ్లకు ఐపీఎల్‌కు బదులుగా ఈ సిరీస్‌పై దృష్టి పెట్టాలి. దాని కోసం రెడీ అవ్వాలి" అని చెప్పాలని భరత్ అరుణ్ అన్నారు. బుమ్రాకు, బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా ఐదవ టెస్టులో వెన్నులో గాయం అయింది. దీని వల్ల బుమ్రా మూడు నెలల పాటు క్రికెట్‌కు దూరమయ్యాడు. ఆ తర్వాత ఐపీఎల్ 2025లో తిరిగి అడుగుపెట్టిన బుమ్రా, ముంబై ఇండియన్స్ తరపున 12 మ్యాచ్‌లు ఆడి 18 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో కేవలం మూడు మ్యాచ్‌లలోనే 14 వికెట్లు సాధించాడు. ఈ సమయంలో అతను రెండుసార్లు ఐదు వికెట్లు కూడా తీసుకున్నాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## రైతులకు యూరియా టోకెన్లు అందజేసిన ఎస్ఐ చైతన్యకుమార్ రెడ్డి...



**చేగుంట సెప్టెంబర్ 2 (మన వార్తా ప్రతినిధి)** చేగుంట మండల కేంద్రానికి యూరియా వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న రైతులు కుటుంబ సభ్యులతో కలిసి పరుగులు తీశారు, యూరియా కోసం ఉదయం నుండే మహిళా రైతులతో కలిసి బారులు తీరారు, విషయం గమనించిన స్థానిక ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి తన సిబ్బందితో కలిసి పోలీస్ పహారాలో రైతులకు టోకెన్లు అందజేశారు, ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కంటిమీద కునుకు లేకుండా బువ్వ తినకుండా, ఇంటి వద్ద పనులన్నీ వదిలేసి ఉదయాన్నే యూరియా దుకాణాల వద్దకు చేరుకోవడం జరుగుతుందని,యూరియా కోసం తిప్పలు తప్పడం లేదని, ఉదయం నుండే కుటుంబ సభ్యులమంతా వచ్చి వరుసలో నిలబడడం జరుగుతుందని ఇంకా ఎన్నిరోజులు యూరియా కోసం నిరీక్షణ చేయవలసి వస్తుందో అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, చేగుంట మండల కేంద్రానికి పెద్ద ఎత్తున రైతులు తరలి రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘాలు జరగకుండా ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి బందోబస్తు ఏర్పాటు చేసి, ఆయననే స్వయంగా రైతులకు టోకెన్లు అందజేయడం జరిగింది,



## డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు...



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 02 (మన వార్త ప్రతినిధి):** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య,సింగిల్ విండో మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి ఆనందరెడ్డి,ఒగ్గు రమేష్,మామిడి సంజీవ్,ఎలుక రామస్వామి,మామిడి రాజు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎర్రోజు సంతోష్ కుమార్,ఎలుక స్వామి,మామిడి రాజేల్లం,దయ్యాల రామకృష్ణ,గుమ్మడి హరీష్ నవీన్,సురేందర్ రెడ్డి,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జనసురక్ష బీమా పథకాలపై అవగాహన సదస్సు...



**-హాజరైన కెనరా బ్యాంకు ప్రధాన కార్యాలయం జనరల్ మేనేజర్ రమణ మూర్తి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి** ఆర్థిక సేవల శాఖ (డియఫ్ఎస్) మార్గదర్శకాల ప్రకారం , యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తుక్కాపురం గ్రామంలో మంగళవారం రోజు జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జనసురక్ష బీమా పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంకు ప్రధాన కార్యాలయం జనరల్ మేనేజర్ రమణ మూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రాధాన్యతను వివరించడంతో పాటు , ప్రధాన మంత్రి జనధన్ యోజన ఖాతాల ప్రారంభం , ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన , ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన , "అటల్ పెన్షన్" యోజనలో నమోదు ప్రక్రియలపై దృష్టి సారించారు. అలాగే , ప్రస్తుత ఖాతాల రీ-కేవైసీ అవసరం , సైబర్ మోసాల నివారణపై కూడా అవగాహన కల్పించారు. ఈ సదస్సులో బ్యాంకు సిబ్బంది , సిఎఫ్ఎల్ సిబ్బంది సహకారంతో వేర్వేరు కౌంటర్ల ద్వారా బీమా పథకాల నమోదు చేపట్టబడింది. బ్యాంకు అధికారులు శిబిర నిర్వహణను పర్యవేక్షించి , ప్రజలతో నేరుగా మాట్లాడి ఆ ప్రాంతంలో బ్యాంకింగ్ సదుపాయాల లభ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు హన్మకొండ రీజినల్ మేనేజర్ శాంతి కుమార్ , లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివరామకృష్ణ , భువనగిరి మండల ఏపీఎం మల్లేశం , తుక్కాపురం గ్రామ కార్యదర్శి లోకేష్ , కెనరా బ్యాంకు భువనగిరి శాఖ చీఫ్ మేనేజర్ మిథిన్ రాజ్ , వారి సిబ్బంది , స్వయం సహాయక సంఘాల సభ్యులు , గ్రామస్థులు , లీడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఆగ్రహం...



**-కేసీఆర్‌పై కక్ష్య సాధింపే చర్యలు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు...**

**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 02 (మన వార్త ప్రతినిధి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో విఫలమై,కేసీఆర్‌పై కక్ష్య సాధింపుకు దిగుతున్నారని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు విమర్శించారు.మంగళవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ కార్యకర్తలు పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ప్రతులను దహనం చేసి, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు,పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. సిద్ధం వేణు మాట్లాడుతూ హామీలు అమలు చేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకే సీఎం రేవంత్ డ్రామాలు చేస్తున్నారని,కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టడం కేసీఆర్‌పై కక్ష్య చర్య అని,తెలంగాణ రైతాంగానికి ప్రాణ వాయువుగా కాళేశ్వరం సాగునీళ్లు అందించిందని అన్నారు. ఎన్ని కమిషన్లు వేసినా,సీబీఐ దర్యాప్తులు జరిపినా కేసీఆర్ కడిగిన ముత్యం లాంటి నాయకుడు. రైతుల వలసలు ఆపి,కోటి ఎకరాలకు నీళ్లు అందించిన అపర భగీరథుడు కేసీఆర్" అని వేణు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి వెంకట నరసింహారెడ్డి,ఉడతల వెంకన్న,గుడిసెల జితేందర్ గౌడ్,గుండ ముత్తన్న,బిల్లవేని పరుశురాం,కముటం రాములు,అరె కొమురయ్య,ఎండి సాదుల్,బొల్లం వెంకటేష్,వోల్లాల రవి గౌడ్,ఆకుల శ్రీనివాస్,సావనపల్లి అనిల్ కుమార్,ర్యాగటి రమేష్,ఎంఢ్ర చందన్,పండుకు భాస్కర్,చిలువేరు సంతోష్ రెడ్డి,కూనబోయిన రఘు,ఎండి సమీర్,దయ్యాల మహేష్,బుర్ర బాలకిషన్,వడియాల సురేందర్ రెడ్డి,దమ్మని మధు,బొప్ప శీను,కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థులు ఎన్నిక..



**జమ్మికుంట, సెప్టెంబర్ 02( మన వార్త ప్రతినిధి)** జమ్మికుంట పట్టణంలోని ఎం ఆర్ సి భవనంలోని మండల స్థాయి మ్యాతమెటిక్స్, సైన్స్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. జమ్మికుంట మండల స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పోటీ పరీక్షలో పాల్గొనగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జమ్మికుంట బాలురకు మొదటి బహుమతి కాసుల విష్ణు ప్రియ, రెండో బహుమతి కోరపల్లి. కె నిహాన్యా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జమ్మికుంట బాలురుకు మూడోవ బహుమతి జయదీప్ జిల్లా లెవెల్ కు కాంపిటీషన్ సెలక్షన్ అయ్యారు. వారికి ఎంఈఓ హేమలత బహుమతులను ప్రకటన చేసీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు జమ్మికుంట ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ సంతోష్ కుమార్ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు



**-ఘనంగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం జన్మదిన వేడుకలు....**

**-66 కేజీల కేకుతో వేడుకలు నిర్వహించిన ఎల్గని వెంకటేష్ గౌడ్..**

**మొయినాబాద్ సెప్టెంబర్ 02:(మన వార్త ప్రతినిధి)** నిత్యం ప్రజా సేవలో ఉండే చేవెళ్ల మాజీ శాసనసభ్యుడు రత్నం అందరివాడని ఆయనకు అందరి సహాయ సహకారాలు అందించాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయనను ఘనంగా సత్కరించారు మరియు చేవెళ్ల నియోజకవర్గ బీజేపీ మండల అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ ప్రజా సేవకే తన జీవితం అంకితం చేస్తానని ప్రజల సమస్యల పరిష్కారానికై నిత్యం కృషి చేస్తానని.. నియోజకవర్గ ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ తనపై ఉండాలని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం పేర్కొన్నారు. అంతకుముందు మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయం నుంచి తన కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి సభను పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలతో జన్మదిన వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రంగా రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు భూపాల్ గౌడ్ బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్, కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, మండల మొయినాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీకాంత్, మండల అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎల్గని వెంకటేష్ గౌడ్ మండల బీజేపీ నాయకులు క్యామా పద్మనాభం,పట్లోల ప్రభాకర్ రెడ్డి, శ్రీరాంనగర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,రత్నం అలియాస్ రామచందర్,లక్ష్మిపతి యాదవ్, బీజేవైఎం శివ,జగపతి యాదవ్, రవీందర్ రెడ్డి, గూడూరు ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి,మరియు నియోజకవర్గం కార్యకర్తలు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలో పాల్గొన్నారు....

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై కుట్రలు మానుకోవాలి



**-బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి...**

**-మొయినాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ర్యాలీ రాస్తారోకో....**

**మొయినాబాద్ సెప్టెంబర్ 02:(మన వార్త ప్రతినిధి)** కాళేశ్వరం ప్రాజెక్టు పైన మాజీ సీఎం కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా మొయినాబాద్ చౌరస్తా లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హామీలు అమలు చేయడంలో చేతకాక బురదజల్లే విధానాలు చేపడుతుందన్నారు. అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ ముఖ్యమంత్రి అని అన్నారు. కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు నిరసనగా ఎన్ని ఉద్యమాలైన చేస్తామని పేర్కొన్నారు. ఇలాంటి అబద్ధపు కుట్రలు మానుకొని తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. తప్పుడు సమాచారంతో కేసులు పెట్టడం సరైనది కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దారెడ్డి వెంకట్ రెడ్డి,నరోత్తం రెడ్డి, ముదిగొండ రవియాదవ్, రాహుప్, గణేష్ రెడ్డి షాబాద్ శ్యామ్ రావు, కుమ్మరి శ్రీనివాస్, కొత్తపల్లి తిరుపతిరెడ్డి, జగన్మోహన్ రెడ్డి,సామ ప్రభాకర్ రెడ్డి,చిన్న,మోర శ్రీనివాస్, సంగం రాజు గౌడ్, పరమేష్, యువజన విభాగం నాయకుడు అరవింద్ రజాక, ప్రకాష్, కావాలి నవీన్, అంజయ్య గౌడ్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 02( మన వార్త ప్రతినిధి):** విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి క్విజ్ పోటీలు చాలా ఉపకరిస్తాయని అటువంటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎల్. ఐ. సి శాఖ వారికి అభినందనలు తెలియజేస్తున్నాని జమ్మికుంట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు బి. వెంకటేశ్వర్లు కొనియాడారు. ఎల్ ఐ సీ ని స్థాపించి 69 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో జమ్మికుంట మండల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు ఎల్ఐసి జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో క్విజ్ పోటీల కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసిసీనియర్ బ్రాంచ్ మేనేజర్ హుజురాబాద్ శ్రీధర్, జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ లేఖాగణేష్ లు ముఖ్య అతిథులుగా పాల్గొనగా జమ్మికుంట బ్రాంచ్ డి. ఓ ఈ.రాజేందర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కాకతీయ పాఠశాల విద్యార్థులు ఆఫ్సర్ ఖైనత్, అనిరుధ్ ప్రథమ స్థానాన్ని పొందగా, కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శర్వాన్ సాయి, అనాసులు ద్వితీయ స్థానాన్ని, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) గణేష్, రాజు లు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో పోటీతత్వం ఏర్పడి మరింత ప్రతిభావంతులుగా తయారు కావడానికి అవకాశం ఏర్పడుతుందని విద్యార్థులు ప్రతిభను వెలికితీసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎల్ఐసి జమ్మికుంట శాఖ డివో రాజేందర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వెంకటేశ్వర్లు తెలిపినారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, శ్రీనివాస్ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ప్రధానోపాద్యులు వెంకటేశ్వర్లు ను ఎల్ ఐ సి అధికారులు సన్మానించారు.

# హాస్టల్లు ఆకస్మిక తనిఖీ



**జమ్మికుంట, సెప్టెంబర్ 02( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు హాస్టల్ లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లో నిర్వహించే బోజన సదుపాయాలు, వండే పరిసరాలను,విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు బీసీ, ఎస్సీ హాస్టల్ బాలికలు, డిగ్రీ, పీజీ హాస్టల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. వంట గదిలో పరిశుభ్రత పాటించాలి,నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అల్పాహారం కార్యక్రమం...



**వేములవాడ సెప్టెంబర్ 02 ( మన వార్త ప్రతినిధి )** వేములవాడ పట్టణంలోని శ్రీ శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున వినాయకుని మండపం వద్ద అల్పాహారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొక్కుల రాజు చేతుల మీదుగా అల్పార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దాదాపు ఒక 200 మందికి అల్పాహారం నిర్వహించామని గత 30 సంవత్సరాల నుండి వినాయక మండపం ఏర్పాటుచేసి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని. శ్రీ శివ గణేష్ యూత్ సభ్యులు తెలియజేశారు. ఉదయం పూట కుంకుమ పూజ కూడా నిర్వహించామని తెలియజేశారు.

## శ్రీ విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

# ఘనంగా మహా అన్నప్రసాద వితరణ



**జమ్మికుంట, సెప్టెంబర్ 2 (మనవార్త)** జమ్మికుంట పట్టణంలోని స్థానిక 21వార్డులో శ్రీ విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయకుని మండపం వద్ద శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీ విగ్నేశ్వర ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ వారు శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలను కన్నుల పండుగగా నిర్వహిస్తారన్నారు. ప్రజలందరూ సుఖః సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు తెలిపారు. అనంతరం శ్రీ విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ గణపతి నవరాత్రోత్సవాలను సభ్యుల సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులుహాపాల్గొన్నారు.

# నల్లమిరియాలలో దాగున్న అద్భుత ఆరోగ్య రహస్యాలు..!



నల్ల మిరియాలను సుగంధ ద్రవ్యాల రాజు అని పిలుస్తారు. వంటకు రుచిని ఇవ్వడమే కాకుండా ఇవి ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. మిరియాలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మితంగా తీసుకోవడం తప్పనిసరి. నల్ల మిరియాలను సుగంధ ద్రవ్యాల రాజు అని పిలుస్తారు. ఇవి వంటకు రుచిని ఇవ్వడమే కాకుండా.. మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఆయుర్వేదంలో వీటిని మందుగా కూడా వాడుతారు. మనం రోజూ తినే ఆహారంలో మిరియాలను చేర్చుకుంటే.. మన శరీరానికి చాలా రక్షణ దొరుకుతుంది. నల్ల మిరియాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. మిరియాలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు మన శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇవి మెదడు పనితీరును, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి. అల్జీమర్స్ వంటి వ్యాధులను కూడా నివారించడానికి సహాయపడతాయి. మిరియాలలో పైపెరిన్ అనే ఒక రసాయనం ఉంటుంది. ఇది క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మిరియాలలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు మన శరీరంలోని కణాలను కాపాడతాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి నల్ల మిరియాలు సహాయపడతాయి. కొద్దిగా వాడితే హై బ్లడ్ షుగర్ తగ్గే అవకాశం ఉంది. మిరియాలు మన జీర్ణ ఎంజైమ్ లను ఉత్తేజపరుస్తాయి. మనం తినే భోజనంతో పాటు వీటిని తీసుకుంటే జీర్ణక్రియ సులభంగా జరుగుతుంది. మిరియాల లోని గుణాలు గ్యాస్ సమస్యలను కూడా తగ్గిస్తాయి. నల్ల మిరియాలను మితంగా వాడితేనే మంచిది. ఎక్కువగా తింటే గ్యాస్, కడుపు మంట వంటి సమస్యలు రావచ్చు. అందుకే ఎంత తినాలనేది డాక్టర్ ను అడిగి తెలుసుకోవడం మంచిది. నల్ల మిరియాలు కేవలం రుచి కోసం మాత్రమే కాదు.. అవి యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. జీర్ణక్రియకు సహాయపడతాయి. రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతాయి. మెదడు ఆరోగ్యాన్ని కాపాడతాయి. కానీ ఎప్పుడూ మితంగానే తీసుకోవాలి.

# మనసున్న మనిషి వెంకటయ్య గౌడ్...

-కలకొండ గ్రామానికి ఆపద్భాంధవుడు...

-కోటి రూపాయలకు పైగా స్వచ్ఛందంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు...






**కల్వకుర్తి,సెప్టెంబర్ 02(మన వార్తా ప్రతినిధి):**రాజకీయ నాయకుడు,దత్తత తీసుకున్న అధికారి గ్రామానికీ అభివృద్ధి చేసిన సంఘటనలు చూసాము కాని వ్యవసాయం చేసుకుంటూ పెట్టుబడి పోను వచ్చినదాన్ని ఊరి అభివృద్ధికి వెచ్చిస్తున్న సంఘటన కలకొండ గ్రామంలో జరిగింది. ఆగ్రామ ఆపద్బాంధవుడు,అభివృద్ధి దాత చింతపల్లి వెంకటయ్య. మాడుగుల మండలం కలకొండ గ్రామానికి చెందిన చింతపల్లి వెంకటయ్య గౌడ్ కిరీటం లేని రారాజు, మా కలకొండ చింతపల్లి వెంకట గౌడ్ అంటున్న గ్రామస్తులు. గ్రామ అభివృద్ధి కోసం దాదాపు కోటి రూపాయలకు పైగా ఖర్చు పెట్టి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఏకైక వ్యక్తి. ప్రభుత్వపరంగా కాకుండా వ్యవసాయం చేసుకుంటూ వచ్చిన తన సొంతఖర్చులతో స్వచ్ఛందంగా అభివృద్ధి పనులు చేసిన ఘనుడు.అతను ఒక రైతు నేను భూమిని నమ్ముకున్నాను. నేను నలుగురికి సేవ చేస్తున్నానంటే ఈ భూమాత పుణ్యమే అంటున్నాడు. కలకొండ గ్రామ ప్రజల కోరిక మేరకు సర్పంచ్ గా, జడ్పిటిసి గా అవకాశం ఇస్తే కాదని రాజకీయంగా కాకుండా తన గ్రామ అభివృద్ధికి నా వంతుగా అభివృద్ధి చేయడంలో ముందుంటానని మన వార్త ప్రతినిధితో తన సంతోషాన్ని పంచుకున్నాడు. **అభివృద్ధి పనులు...** కలకొండ గ్రామంలో సీ.సీ. కెమెరాల ఏర్పాటు.



నాలుగు దేవాలయాలు.ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 4 మరుగుదొడ్లు నిర్మించాడు. విద్యార్థుల నోట్ బుక్స్, క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు.ఊర్లో హైమాక్స్ లైట్స్, ఊరిలో ఎవరైనా చనిపోతే తన కుటుంబానికి రూ,5000 ఆర్థిక సహాయం అందిస్తూ మానవత్వాన్ని చటుకుంటాడు. గ్రామానికి ఇరువైపులా చేయడం జరిగింది. తను పండించిన పంటకు పెద్దుబడి పోను మిగిలిది,సుమారు కోటిరూపాయలకు చేసిన మహా గొప్ప వ్యక్తి కలకొండ ఇతడు చేస్తున్న సేవలు ఢిల్లీ వరకు నిదర్శనం రాష్ట్రవ్యాప్తంగా **అభివృద్ధి కోనం ఆయన కాదన్నారు...** అన్ని పార్టీల



తన సొంత డబ్బులతో కోసం స్కూల్ బ్యాగ్స్ తక్షణసాయంగా ఆ కాలనీ బోర్లు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తన సొంత డబ్బులతో పైగా అభివృద్ధి పనుల కోసం కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ రైతు బిడ్డ చింతపల్లి వెంకటయ్య గౌడ్.కలకొండ గ్రామంలో వెళ్లాయి అంటే అతని మంచితనం అతను చేస్తున్న సేవలే అందుకు చర్చగామారనుంది అని గ్రామస్తులు చెపుతున్నారు. **గ్రామ పుట్టారు-ప్రముఖ నాయకులు ఆహ్వానం వలికినా** చూపు ఆయనవైపు ఆయన చూపు మాత్రం కలకొండ గ్రామ అభివృద్ధి వైపు ఉందని ప్రస్తుత ముఖ్యమంత్రి కూడా కొందరు రాజకీయ నాయకులతో ఇతని పై ఫోకస్ పెట్టడం



జరిగిందని కల్వకుర్తి ఎమ్మెల్యే అందర్నీ ఆకర్షించే విధంగా ఆకట్టుకుంటున్న వైనం దీనిపై **పుట్టారు...**గ్రామానికి ఎన్నో గ్రామస్తులు ఆనందం వ్యక్తం సంబంధించిన అభ్యర్థిగా మండలం మొత్తం చింతపల్లి

కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ మధ్యనే కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది. వెంకటయ్య గౌడ్ చేసే పనులు కలకొండ గ్రామంలో ఏ చిన్న కార్యక్రమం జరిగిన అతను ముందుండి తన వంతుగా సహాయం చేస్తూ అందర్నీ ప్రస్తుత ఎంపీ.ఎమ్మెల్యేలు అతని గ్రామానికి వెళ్లి మరి కలవడం జరిగింది.**గ్రామ అభివృద్ధి కోసం ఆయన** పనులు చేస్తున్న కలకొండ గ్రామ రైతు చింతపల్లి వెంకటయ్య గౌడ్ .గ్రామ అభివృద్ధి కోసం ఆయన పుట్టారని చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి అతనికి త్వరలో రానున్న ఎన్నికల దృశ జెడ్పిటిసి. లేదా సర్పంచ్ చింతపల్లి వెంకటయ్య గౌడ్ కు అవకాశం కల్పించాలని భారీ మెజారిటీతో అతని గెలుపు ఖాయమని కలకొండ గ్రామ ప్రజల మద్దతు అతనికి ఉంటుందని వారు అన్నారు. మాడుగుల వెంకటయ్య గౌడ్ పై కోడైకొస్తుంది ఆ గ్రామానికి సంబంధించి ఆయనే ఒక పెద్ద కొడుకు అని అతనికి అవకాశం ఇస్తే కలకొండ గ్రామాభివృద్ధి శరవేగంగా జరుగుతుందని కలకొండ గ్రామమే కాక చుట్టుపక్కల గ్రామాలు కూడా కోడై కోస్తున్నాయి.కలకొండ గ్రామం చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధి చెందాలి అంటే ఇతనికి సర్పంచ్ గా జెడ్పిటిసి గా అవకాశం ఇవ్వాలని దీనివల్ల పార్టీకి మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.



# పళ్లు తోముకున్న వెంటనే నీళ్లు ఎందుకు తాగొద్దు..?

పళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మంచి నోటి పరిశుభ్రత, ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పకుండా దంత వైద్యుడిని సందర్శించడం అవసరం. నోటి ఆరోగ్యం మొత్తం శరీర ఆరోగ్యంతో ముడిపడి ఉంటుంది. కాబట్టి నోటి సమస్యలు గుండె జబ్బులు వంటి ఇతర ఆరోగ్య సమస్యలకు దారి తీయవచ్చు. ఉదయం, రాత్రి బ్రష్ చేసిన తర్వాత నీరు త్రాగవద్దని అంటారు. కానీ దీని వెనుక ఉన్న కారణం ఏంటో మీకు తెలుసా? బ్రష్ చేసిన తర్వాత టూత్‌పేస్ట్ నుండి పలుచని ఫ్లోరైడ్ పొర మన దంతాలపై పేరుకుపోతుంది. ఈ పొర బ్యాక్టీరియాతో పోరాడి ఎనామెల్‌ను బలపరుస్తుంది. ఫ్లోరైడ్ యొక్క పని దంతాలను కావిటీస్ నుండి రక్షించడం. ఎనామెల్ దెబ్బతినకుండా నిరోధించడం.ఉదయం, రాత్రి బ్రష్ చేసిన తర్వాత నీరు త్రాగవద్దని అంటారు. కానీ దీని వెనుక ఉన్న కారణం ఏంటో మీకు తెలుసా? బ్రష్ చేసిన తర్వాత టూత్‌పేస్ట్ నుండి పలుచని ఫ్లోరైడ్ పొర మన దంతాలపై పేరుకుపోతుంది. ఈ పొర బ్యాక్టీరియాతో పోరాడి ఎనామెల్‌ను బలపరుస్తుంది. ఫ్లోరైడ్ యొక్క పని దంతాలను కావిటీస్ నుండి రక్షించడం. ఎనామెల్ దెబ్బతినకుండా నిరోధించడం. మీరు బ్రష్ చేసిన వెంటనే నీరు త్రాగినా లేదా శుభ్రం చేసినా ఈ ఫ్లోరైడ్ త్వరగా కొట్టుకుపోతుంది. దీని కారణంగా టూత్‌పేస్ట్ ప్రభావం అసంపూర్ణంగా ఉంటుంది. మీ దంతాలు కావిటీస్ నుండి పూర్తిగా రక్షించబడవు. దంతవైద్యుల అభిప్రాయం ప్రకారం.. ఫ్లోరైడ్ దాని ప్రభావాన్ని చూపించడానికి కనీసం 10-15 నిమిషాలు పడుతుంది. అప్పుడు మాత్రమే అది ఎనామెల్‌ను బలోపేతం చేస్తుంది. మీరు ఆరోగ్యకరమైన దంతాలను కోరుకుంటే మీరు బ్రష్ చేసిన తర్వాత కొంత సమయం వేచి ఉండాలి. నీరు మాత్రమే కాదు, టీ-కాఫీ లేదా ఏదైన తినడం కూడా బ్రష్ చేసిన వెంటనే మానుకోవాలి. మీ ఈ ఒక్క అలవాటుతో మీరు మీ దంతాలను బలంగా, చాలా కాలం పాటు కావిటీస్ లేకుండా ఉంచుకోగలుగుతారు. ఇది మీ ఆరోగ్యకరమైన చిరునవ్వును కాపాడుకోవడానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన దంతాల కోసం రోజుకు రెండుసార్లు బ్రష్ చేయాలని దంతవైద్యులు సిఫార్సు చేస్తారు. ఇది దంతాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. మంచి అలవాట్లతో మీ దంతాలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.